తక్కువ ధరకే ప్రకటనలు

మీ వ్యాపార అభివృద్ధి కోరకు..
ప్రకటనలు అత్యంత తక్కువ ధరకే
(అన్ని పత్రికల కంటే తక్కువ ధరకే)
ప్రతి రోజు వేయబడును
ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ
సెల్ : 79894 45029 సెల్ : 73862 03537
email: suryaudhyamdaily@gmail.com

RNI APTEL /2017/74254

# సూర్య ఉదయం

ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
సూర్య ఉదయం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో అన్ని నియోజకవర్గ, కేంద్రాలలో ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునుపూర్తి వివరాలకు సంప్రదించండి.
ఐడి కార్డు ఉచితం
యం.సునీల్ కుమార్
సూర్య ఉదయం తెలుగు దిన పత్రిక ఎడిటర్
సెల్ : 08512 254632

ఎడిటర్ : యం. సునీల్ కుమార్ సంపుటి : 08 సంచిక : 97 శనివారం 28 - 02 - 2026 పేజీలు : 08 వెల రూ. 5 రూ/
Published From Kurnool : Circulated at VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam,Chittoor, Kurnool, Kadapa, Anantapuram, Hyderabad



2 లో

## నా ఆరోగ్యం గురించి ఆందోళన వద్దు

- శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ
- బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ ప్రచారం
- తాను ఆరోగ్యంగా ఉన్నానన్న బొత్స
- రొటీన్ చెకప్ కోసం ఆసుపత్రికి వచ్చానని వెల్లడి

# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

- రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు
- వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే
- 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా
- గృహ నిర్మాణం, వ్యవసాయరంగంపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు
- 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



అమరావతి :
రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణంపై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల - మిగతా 2 లో

## ఏపీకి మరో భారీ పరిశ్రమ



- దేశంలోనే తొలి ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్
- ఏపీకి రానున్న దేశంలోనే తొలి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్
- తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1350 కోట్ల పెట్టుబడి
- అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- 2026 అక్టోబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభం లక్ష్యం
- ఈ ప్రాజెక్టుతో సుమారు 200 మందికి ప్రత్యక్ష ఉపాధి

అమరావతి :
ఏపీ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. దేశంలోనే మొట్టమొదటి అమోర్ఫస్ ఎలక్ట్రికల్ స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనున్నారు. అమెరికా-జపాన్ దేశాలకు చెందిన ప్రొటీరియల్ అనే - మిగతా 2 లో

# దమ్ముంటే ఇప్పుడు ఎన్నికలు నిర్వహించండి

- మోదీకి సవాల్ విసిరిన కేజ్రీవాల్
- లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ తర్వాత కేజ్రీవాల్ తొలి ప్రెస్ మీట్
- ఆప్‌ను నాశనం చేసేందుకు మోదీ, షా కుట్ర పన్నారని ఆరోపణ
- దమ్ముంటే ఢిల్లీలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్రానికి సవాల్
- తప్పుడు కేసు పెట్టినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఈడీ కేసును కూడా ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని వెల్లడి



ఢిల్లీ :
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో క్లీన్‌చిట్ లభించిన అనంతరం ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ని నాశనం చేసేందుకే కుట్ర పన్నారని ఆరోపించారు. దమ్ముంటే ఢిల్లీలో వెంటనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని కేంద్రానికి సవాల్ విసిరారు.మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి సీనియర్ నేతలతో కలిసి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కేసులో తనను, ఆప్ నేతలను ఇరికించినందుకు మోదీ, షా ద్వయం ఢిల్లీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదొక తప్పుడు, కల్పిత, పూర్తిగా నిరాధారమైన కేసని, అందుకే న్యాయవిచారణలో నిలవలేకపోయిందని అన్నారు. - మిగతా 2 లో

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ



- కుమారుడి వివాహానికి ప్రత్యేక ఆహ్వానం
- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ
- కుమారుడి వివాహ వేడుకకు రావాలని ప్రత్యేక ఆహ్వానం
- క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక సమావేశం
- మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న వివాహ వేడుక

అమరావతి :
ఏపీ సీఎం చంద్రబాబును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని చంద్రబాబును భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు.భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరు - మిగతా 2 లో

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు



- ఇజ్రాయెల్ ఎంబసీ అధికారులకు అమెరికా రాయబారి కీలక ఆదేశాలు
- వెంటనే ఇజ్రాయెల్‌ను వీడాలని రాయబారి ఆదేశాలు
- ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేనప్పటికీ, దేశం వీడితే మంచిదని సూచన
- అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని స్పష్టీకరణ
- ఇరాన్‌పై అమెరికా భీకర దాడికి ముందే ఇజ్రాయెల్‌ను వీడితే మంచిదని సూచించారు

ఢిల్లీ :
ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ, ఇజ్రాయెల్‌ను వెంటనే వీడాలని అమెరికా రాయబారి మైక్ హకబీ అక్కడి ఎంబసీలోని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్, అమెరికా మధ్య గత కొన్నాళ్ళుగా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఈ ఆదేశాలు జారీ చేశారు.వెంటనే ఇజ్రాయెల్‌ను వీడి స్వదేశానికి వెళ్లాలని సూచించారు. సిబ్బంది అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేదని, కానీ ఇరాన్‌పై అమెరికా - మిగతా 2 లో


2 లో

## సీఎం రేవంత్‌తో మాజీ మావోయిస్టు నేతల భేటీ

- సచివాలయంలో సీఎంను కలిసిన ఆరుగురు మాజీ మావో నేతలు
- సీఎంను కలిసిన వారిలో దేవ్‌జీ, రాజిరెడ్డి, బదే చొక్కారావు తదితరులు
- పలు అంశాలపై చర్చలు జరిగినట్టు సమాచారం

## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట


2 లో

- రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!
- పెండింగ్ బకాయిల విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు
- విడతల వారీగా బకాయిల చెల్లింపు ప్రక్రియ షురూ
- గ్రామ పంచాయతీలకు సైతం రూ. 389 కోట్ల నిధులు

# న్యాయ వ్యవస్థపై నమ్మకం నిలబడింది

- ఢిల్లీ మద్యం కేసులో కోర్టు తీర్పుపై కవిత
- ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు భారీ ఊరట
- నిందితుల పేర్లను డిశ్చార్జ్ చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులను జారీ
- మద్యం కేసులో కోర్టు తీర్పు అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత స్పందించారు
- 'సత్యమేవ జయతే' అని ఆమె ఎక్స్‌లో పోస్టు
- ఢిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్, కవిత, మనీశ్ సిసోదియాకు విముక్తి



హైదరాబాద్ :
దిల్లీ మద్యం పాలసీ వ్యవహారం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులందరిపైనా ఉన్న కేసులను కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ అభియోగాలు మోపిన 23 మందికి విముక్తి కల్పించింది. ఈ కేసులో కవితతో పాటు దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాకు కూడా ఊరట లభించింది. నిందితుల - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఎడతెగని యుద్ధం



నాలుగురోజుల్లో ఉక్రెయిన్‌ను జయించగలనని పుతిన్ అనుకున్నారు. నాలుగురోజుల్లో రష్యాను దారికి తేగలనని ట్రంప్ భ్రమపడ్డారు. నాలుగేళ్ళు పూర్తిచేసుకున్న యుద్ధం మరో నాలుగేళ్ళకయినా ముగుస్తుందా? అన్నది అనుమానం. ఇప్పటికిప్పుడు యుద్ధం ఆగితే కూడా ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి ఎ88 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందట. రష్యాకు జరిగిన నష్టం అంతకంటే అధికం, లెక్కకు అందనిది. అప్పటివరకూ తనకున్న విస్తృత సహజవాయువు మార్కెట్‌ను ఈ యుద్ధం కారణంగా అది కోల్పోయింది. ఒక్క యూరప్‌ను తీసుకున్నా ఏటా నలభైబిలియన్ డాలర్లు నష్టపోతోంది. విదేశాల్లో 335 బిలియన్ డాలర్ల నిధులు ఇరుక్కుపోవడం రష్యాకు మరో దెబ్బ. అమెరికా అధ్యక్షుడు ఏవో హామీలు ఇస్తున్నారు కానీ, యుద్ధం ఆగినా కూడా అందులో అధికభాగం రష్యాకు దక్కవు. పశ్చిమదేశాల ఆర్థిక, ఆయుధ అండదండలు దండిగా ఉన్న ఉక్రెయిన్ సరే, రష్యా మాత్రం ఇంకెంతకాలమని యుద్ధం చేయగలదు?స్పెషల్ మిలటరీ ఆపరేషన్ అని ఓ చిన్న పేరు పెట్టి 2022లో యుద్ధరంగంలోకి దిగినప్పుడు రష్యాతో పాటు పశ్చిమదేశాలు కూడా ఉక్రెయిన్ దురాక్రమణ కొద్దిరోజుల్లోనే ముగిసిపోతుందని అనుకున్నాయి. కానీ, రెండో ప్రపంచయుద్ధం అనంతరం యూరప్‌లో సాగిన అతిపెద్ద యుద్ధంగా ఈ సైనిక చర్య పరిణమించింది. నాజీ జర్మనీకి వ్యతిరేకంగా సోవియట్ సైన్యం సాగించిన పోరాటం కంటే ఇదే సుదీర్ఘంగా సాగుతోంది. తాను అధికారంలో లేకపోవడంతోపాటు అసమర్థ బైడెన్ అమెరికా అధ్యక్షుడుగా ఉండటం వల్లనే పుతిన్ తలెగరేశారని, తాను తిరిగి అధికారంలోకి వచ్చిన మర్నాడే యుద్ధాన్ని ఆపేస్తానని డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల సభల్లో చెప్పుకున్నారు, పుతిన్‌ను లొంగదీయగల సమర్థత తనకు ఉన్నదని బలంగా నమ్మారు. అధ్యక్షుడైన తరువాత ఓవల్ ఆఫీసుకు ఉక్రెయిన్ అధినేతను పిలిచి, తన ఉపాధ్యక్షుడితో కలిసి అవమానించడానికి కూడా ట్రంప్ వెనుకాడలేదు. జెలెన్‌స్కీ కారణంగానే యుద్ధం వచ్చిందంటూ పుతిన్ పక్షాన, పుతిన్ భాషలో, పుతిన్ వాదనే ట్రంప్ చేశారు. రాజీకి రాకపోతే సహాయం నిలిపివేస్తానని హెచ్చరించి, నెలలపాటు అస్త్రాలు అందకుండా చేశారు. ఆ దెబ్బతో, ఉక్రెయిన్ తనవద్ద ఉన్న అరుదైన ఖనిజాలు తవ్వుకుపోవడానికీ, పునర్నిర్మాణంలో అధిక వాటా ఇవ్వడానికి అమెరికాతో బేరం కుదుర్చుకుంది. ఆ తరువాత ట్రంప్ గాలి రష్యామీదకు మళ్ళింది. చమురు కంపెనీలపై నిషేధాలతో, ఎగుమతులపై ఆంక్షలతోనూ, దాని మిత్రదేశాల మీద అదనపు సుంకాలతోనూ ఒత్తిడిపెంచే ప్రయత్నాలు అనేకం జరిగాయి. నిజానికి, యూరప్ సైతం సుదీర్ఘకాలం రష్యా చమురు, సహజవాయువుల దిగుమతులను నిలిపివేయలేకపోయింది. పాశ్చాత్యదేశాలు హెచ్చరించినప్పుడల్లా భారత్ తన ఏడాది దిగుమతులను వాటి ఒకరోజు దిగుమతితో పోల్చిచూపేది. లూకాయిల్, రోస్నెఫ్ట్ వంటి రష్యన్ చమురు కంపెనీలమీద అమెరికా అధ్యక్షుడు ఆంక్షలు విధించడం, దిగుమతులకు భారత్ దూరం కావడం వంటి పరిణామాలు రష్యాను కొంత దెబ్బతీసినమాట నిజం. అయితే, ఆంక్షలు రష్యాను బలహీనపరిచాయే తప్ప, సాగిలబడేట్టు చేయలేకపోయాయి. ఏడాదిపాటు తీవ్రంగా శ్రమించిన తరువాత, ఉక్రెయిన్, రష్యాలను ట్రంప్ చర్చలకు కూచోబెట్టగలిగారు కానీ, భూభాగాలు, నష్టపరిహారాలు, భద్రత హామీలు ఇత్యాది విషయాల్లో తగవు తీరకపోవడంతో వ్యవహారం ముందుకు సాగడం లేదు.యుద్ధంలోకి అడుగుపెట్టిన కొత్తల్లో రష్యా మంచి జోరుగా ఉక్రెయిన్ భూభాగాల్లోకి చొరబడగలిగిందని, ఆ తరువాత ఎక్కువ వదులుకొని, కొంత నిలబెట్టుకోగలిగిందని అంటారు. యుద్ధంలో అసత్యాలు అర్థసత్యాలే తప్ప నిజం వెలుగుచూడదు. విజయాలు, మరణాల లెక్కలనూ అనుమానించాల్సిందే. రెండుదేశాలు అపార ఆస్తి, ప్రాణనష్టాలు చవిచూశాయి. గత ఏడాది డిసెంబరు నాటికి మూడులక్షల పాతికవేలమంది రష్యన్ సైనికులు, లక్షా నలభైవేలమంది ఉక్రెయిన్ సైనికులు కన్నుమూశారని ఒక అమెరికన్ సంస్థ అంచనా. తన అధీనంలో ఉన్న ఉక్రెయిన్ భూభాగాలను వదులుకోకపోవడంతో పాటు, వ్యూహాత్మకంగా అవసరమైన ప్రాంతాల నిస్సైనికీకరణను కూడా రష్యా కోరుతున్నదువల్లనే చర్చలు ముందుకు సాగడం లేదని అంటారు. ఉక్రెయిన్‌కు ఇకపై మారణాయుధాలు అందవన్న హామీతో పాటు, ఈ యుద్ధానికి మూలకారణమైన నాటో విస్తరణ విషయంలోనూ నిర్దిష్టమైన హామీ పాశ్చాత్యదేశాల నుంచి దక్కేవరకూ రష్యా వెనక్కుతగ్గదు. 2030లో కూడా మీడియా ఇదే యుద్ధాన్ని, అవే సమస్యలను, ఇవే అంశాలను చర్చించుకోవాల్సి ఉందని ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్య అతిశయోక్తి కాకపోవచ్చు.

## నా ఆరోగ్యం గురించి ఆందోళన వద్దు

**మొదటిపేజీ తరువాయి** – తాను ఆరోగ్యంగానే ఉన్నానని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రొటీన్ హెల్త్ చెకప్ లో భాగంగానే తాను ఆసుపత్రికి వచ్చానని వెల్లడించారు. ఈ మేరకు ఆయన వివరణ ఇచ్చారు. బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. అటు, బొత్స కుటుంబ సభ్యులు కూడా ఈ ప్రచారాన్ని ఖండించారు.

## ఏపీకి మరో భారీ పరిశ్రమ

**మొదటిపేజీ తరువాయి** – సంయుక్త సంస్థ ఈ ప్రాజెక్టును తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో స్థాపించనుంది. రూ.1350 కోట్ల భారీ పెట్టుబడితో 'మెట్‌గ్లాస్ ఇండియా' పేరుతో ఈ ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు కంపెనీ ప్రకటించింది.ఈ స్టీల్ ప్లాంట్‌ను ప్రొటీరియల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ అత్యాధునిక జపాన్ టెక్నాలజీని ఉపయోగించి అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలిదశలో ఏటా 30 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను ప్రారంభించ నున్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభిస్తామని ప్రొటీరియల్ సంస్థ సీఈవో శాన్‌స్టాక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాల వల్లే తాము ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ స్టీల్ ప్లాంట్ రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని భావిస్తున్నారు.

## మోదీకి సవాల్ విసిరిన కేజ్రీవాల్

**మొదటిపేజీ తరువాయి** – ఈ కేసులో విచారణ ప్రారంభించడానికి తగిన ఆధారాలు లేవని రౌస్ అవెన్యూ కోర్టు 600 పేజీల తీర్పులో స్పష్టం చేసిందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. సీబీఐ కేసును కోర్టు కొట్టేసిన నేపథ్యంలో, ఈడీ కేసు కూడా నిలబడదని, త్వరలోనే దానిని ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని తెలిపారు. ఈ తీర్పుతో తాను, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి ఆప్ నేతలు 'కట్టర్ ఇమాన్‌దార్' (అత్యంత నిజాయతీపరులు) అని మరోసారి రుజువైందని అన్నారు."ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలే ఈ కుట్రకు సూత్రధారులు. మమ్మల్ని అధికారం నుంచి దించేందుకే నాలుగేళ్లుగా సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలను వాడుకుని వేధించారు" అని కేజ్రీవాల్ ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికలు పెడితే, బీజేపీకి 10 సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలపై కేసులు ఉన్నా ఎందుకు జైలుకు వెళ్లడం లేదని, కాంగ్రెస్ ఆరోపణలపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటీ

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రాల నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు.ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టమవుతోంది. తన కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని చంద్రబాబును భట్టి విక్రమార్క కోరారు.



# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి** – ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019 కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తిచేసి ఇస్తామన్నారు. 2029 లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.ఉద్యాన పంటల్లో రాయలసీమను నెంబర్‌వన్ : అనంతరం వ్యవసాయరంగ బడ్జెట్‌పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఉద్యాన పంటల్లో ప్రపంచంలోనే రాయలసీమను నెంబర్‌వన్‌గా చేస్తామని తెలిపారు. రాయలసీమలో ఉద్యాన పంటల దిగుబడుల్ని 400 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమ మేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరక్కుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు ప్రకటించారు.వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించి రైతులను లాభాలబాట పట్టించడం, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత కల్పించడంతో పాటు డిమాండ్ ఆధారంగా పంటలు వేయడం, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు భరోసా రూ.7500 మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.14 వేలకు పెంచిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

**జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే :** "వైఎస్సార్సీపీ హయాంలో సాగురంగంలో తీవ్రంగా నష్టపోయాం. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే. పంచ సూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తే పంటలకు మంచి ధర వస్తుంది. ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతులకు పంపిణీ చేస్తున్నాం. రైతు భరోసా పేరుతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మిగతా ప్రోత్సాహకాలు ఆపేసింది. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లకు పైగా ఇచ్చాం. మేం వచ్చాక రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించాం.ఎక్కడా రైతుల ఆత్మహత్యలు జరగకుండా చర్యలు చేపట్టాం. రైతుల ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. సాగురంగంలో ఏఐ, ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. 8 వేలకు పైగా గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. కౌలురైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసి నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు."వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం. రైతులకు ఆధునిక పరికరాలను పరిచయం ప్రోత్సహిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్‌పై అధిక దృష్టి పెట్టాం. ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాలకు విస్తరిస్తాం. రాయలసీమలో 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు అవుతోంది. దేశంలోనే అత్యధిక పండ్లు పండే ప్రాంతంగా రాయలసీమ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్‌ను 40 లక్షల ఎకరాలకు పెంచుతాం. రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఏలూరు దగ్గర అతిపెద్ద కోకో సిటీ వస్తుంది. ఏజెన్సీలో కాఫీ పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం. అతిపెద్ద ఆక్వా కల్చర్ హబ్‌గా మన రాష్ట్రం తయారవుతున్న సీఎం చంద్రబాబు.

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు



**మొదటిపేజీ తరువాయి** – భీకర దాడికి ముందే ఇజ్రాయెల్‌ను వీడితే మంచిదని సూచించారు.ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్‌పై దాడులకు దిగే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. తమతో అణుఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ట్రంప్ హెచ్చరికలు చేసినప్పటికీ అణు ఒప్పంద చర్చలు అంత ఫలప్రదంగా ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఇజ్రాయెల్‌లోని తన ఎంబసీకి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. అమెరికా తమపై దాడి చేస్తే ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ ఇప్పటికే పలుమార్లు అమెరికాకు స్పష్టం చేసింది. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను నాశనం చేస్తామని ప్రకటించింది.

## సీఎం రేవంత్‌తో మాజీ మావోయిస్టు నేతల భేటీ



**మొదటిపేజీ తరువాయి** – దశాబ్దాల పాటు అడవిని నమ్ముకుని సాయుధ పోరాటం చేసిన మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఇప్పుడు ప్రజాస్వామ్య మార్గంలోకి అడుగుపెడుతున్నారు. కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' చివరి అంకానికి చేరుకోవడంతో, కీలక నేతలు వరుసగా లొంగిపోతున్నారు. ఈ క్రమంలో, హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆరుగురు మాజీ మావోయిస్టు నేతలు ఈరోజు భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇటీవలే డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయిన సీనియర్ నేతలు తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ), మల్లా రాజిరెడ్డి (సంగ్రామ్), బడే చొక్కారావు (దామోదర్), నూనె నరసింహారెడ్డి (గంగన్న)లతో పాటు సుజాతక్క, చంద్రన్నలు ముఖ్యమంత్రిని కలిశారు. దశాబ్దాల అజ్ఞాతవాసం తర్వాత ఈ అగ్రనేతలంతా నేరుగా అధికార కేంద్రమైన సచివాలయంలో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో భేటీకి వెళుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు "సీఎంతో ఏం చర్చిస్తారు?" అని ప్రశ్నించగా, అగ్రనేత దేవ్‌జీ స్పందిస్తూ "పొలిటికల్ ఎజెండా" అని క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. దీనితో వీరంతా భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. లొంగిపోయిన నేతల పునరావాసం, వారి కుటుంబాల భద్రతపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వీరు చేపట్టబోయే తదుపరి కార్యాచరణపై సీఎంకు వివరించినట్లు సమాచారం.

# న్యాయ వ్యవస్థపై నమ్మకం నిలబడింది

**మొదటిపేజీ తరువాయి** – పేర్లను డిశ్చార్జ్ చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. మద్యం కేసులో కోర్టు తీర్పు అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత స్పందించారు. 'సత్యమేవ జయతే' అని ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు.

**జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారు? :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని తెలంగాణ ప్రజలకు తాను మొదటి నుంచీ చెబుతున్నానని ఆమె గుర్తు చేశారు. అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పును వెలువరించిందని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని కవిత వివరించారు. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని తాను ఎన్నోసార్లు చెప్పానన్నారు. ఈ కేసు వల్ల తాను, తన కుటుంబం 5 నెలల పాటు క్షోభ అనుభవించామన్నారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. తన కుటుంబానికి దూరమై, 5 నెలలు జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారని ఆమె ప్రశ్నించారు. కోర్టు తీర్పు రాకుండానే కొందరు అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు."మేము ముందు నుంచి ఏదైతే తెలంగాణ ప్రజలకు చెబుతూ వచ్చామో అదేవిధంగా ఇవాళ కోర్టు అందరినీ నిర్దోషులుగా విడుదల చేయడం జరిగింది. ఈ దేశంలో న్యాయవ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకాకుండా కాపాడింది. రాజకీయపరంగా కేసు పెట్టారని నేను పదే పదే చెప్పిందే నిజమైంది. కడిగిన ముత్యంలా బయటకు




వస్తానని నేను ఇంతకు ముందే చెప్పాను. అదేవిధంగా రావడం జరిగింది. నేను జైలులో ఉన్న సందర్భంలో కార్యకర్తలు అనేక సార్లు వారి సొంత డబ్బులు ఖర్చు చేసి ఢిల్లీకి వచ్చి నాకు, నా కుటుంబానికి అండగా నిలబడ్డారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను"– కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

**సరైన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారు :** విచారణ సందర్భంగా సరైన ఆధారాలు లేకుండానే ఈ కేసులో పేర్లు చేర్చారని విచారణ సందర్భంగా సీబీఐపై రౌస్ అవెన్యూ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని మండిపడింది. నిందితులు తప్పు చేశారనటానికి సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. తగిన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో సీబీఐ అధికారులపైనే దర్యాప్తు జరగాలని అభిప్రాయపడ్డారు. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా ఇతర నిందితులందరిపై సీబీఐ కేసులు కొట్టివేసింది. నిందితుల డిశ్చార్జ్ పిటిషన్లపై కోర్టులో 45 రోజుల పాటు వాదనలు సాగాయి.

**నాకు ఈ కేసుతో సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పా :** ఢిల్లీ మద్యం కేసులో తనకు ఏమాత్రం సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పానని, తాను అన్నదే నిజమని ఇవాళ కోర్టు తీర్పుతో తేలిందని కవిత అన్నారు. కొన్ని నెలలపాటు జైలులో ఉంచి మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు తెలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని మండిపడ్డారు. తనపై పెట్టిన కేసువల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నట్లుగా తన అన్న కేటీఆర్ పోస్టుచేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి తాను కారణమా? అని ఆమె కేటీఆర్‌ను ప్రశ్నించారు. ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవటం, ఉద్యోగాలు ఇవ్వకపోవటం బీఆర్ఎస్ ఓటమికి కారణమన్నారు.

**మూడు నెలల్లో కొత్తపార్టీ పెడుతున్నా :** అభ్యర్థులను మార్చకుండా మళ్లీ వాళ్లకే టికెట్లు ఇవ్వటం బీఆర్ఎస్ ఓటమికి ఓ కారణమని కవిత అన్నారు. దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇచ్చి ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అన్నింటికంటే ముఖ్యంగా వారి అహంకార ధోరణే పార్టీ ఓటమికి కారణమన్నారు. ఇవాళ కోర్టు తీర్పును వారికి అనుకూలంగా మార్చుకుని మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదన్నారు. మరో మూడు నెలల్లో కొత్త పార్టీ పెట్టబోతున్నానన్నారు. తనపై పెట్టిన కేసులపై మూడేళ్లుగా ఒంటరిగానే పోరాడుతున్నానని కవిత తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి నాకు ఎప్పుడూ మద్దతు రాలేదన్నారు. పార్టీ పెట్టే ముందే కోర్టు తీర్పు రావటం సంతోషకరమన్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట




**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ. 745 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేశారు.

**హామీ నెరవేర్చిన సర్కార్**

ఉద్యోగ సంఘాలతో గతంలో జరిపిన చర్చల సందర్భంగా.. పెండింగ్ బకాయిలను విడతల వారీగా క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా ఈ భారీ మొత్తాన్ని కేటాయించింది. జీతాలు, పెన్షన్లు మరియు ఇతర అలవెన్సుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయంతో పెద్ద ఉపశమనం లభించినట్లయింది.

**పంచాయతీలకూ నిధుల పంపిణీ**

స్థానిక సంస్థల బలోపేతానికి కూడా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ.389 కోట్ల నిధులను విడుదల చేసింది. దీనివల్ల గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అత్యవసర పనులకు మార్గం సుగమం కానుంది.

## వాస్తవాలు ఒప్పుకో... నేను కాదు మీ అహంకారమే ఓటమికి కారణం

**కేటీఆర్‌కు కవిత కౌంటర్**

**మద్యం కుంభకోణం కారణంగా బీఆర్ఎస్ ఓడిపోయిందని అభిప్రాయపడిన కేటీఆర్**

**ఓటమికి నేను కారణమా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కవిత సవాల్**

**ప్రజలకు ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, దోపిడీదారులకు టిక్కెట్లు ఇవ్వడం ఓటమికి కారణమని వెల్లడి**

**మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కవిత వ్యాఖ్య**



**మొదటిపేజీ తరువాయి** – వాస్తవాలు ఒప్పుకో అంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై కేటీఆర్ స్పందించారు. మద్యం కుంభకోణం పేరుతో ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చివేశారని, తెలంగాణలో ఆ కారణంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈరోజు కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగిందని అన్నారు.మద్యం కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయంపాలైందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సోదరుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టును చూశానని, తనపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నట్లుగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమా సమాధానం చెప్పాలని నిలదీశారు.ప్రజలకు ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే తిరిగి టిక్కెట్లు ఇవ్వడం, అన్నింటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈరోజు కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకుని మాట్లాడటం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూస్తున్నారని, ఇది సరైనపద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని కేటీఆర్‌కు సూచించారు.

సూర్య ఉదయం
తెలుగు దిన పత్రిక
శనివారం 28 - 02 - 2026

# కూలీలతో వెళుతున్న బొలేరో వాహనం బోల్తా

**40 మందికి గాయాలు**

**దేవనకొండ మండలంలో ప్రమాదం**

**నలుగురి పరిస్థితి విషమంగా ఉందన్న వైద్యులు**

**డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం!**

**ఆలూరు ఎమ్మెల్యే విరపాక్షి పరామర్శించడం జరిగింది.**



**సూర్య ఉదయం ప్రతినిధి :-**కర్నూలు జిల్లా దేవనకొండ మండలం పుట్టకలమర్రి క్రాస వద్ద అదుపుతప్పి బోల్తాపడిన బులోరా ఆ్యా39 ఖ్5621 ప్రమాదంలో 40 మందికి గాయాలయ్యాయి. కూలి పని కోసం బొలేరో వాహనంలో 40 మంది కూలీలు పుట్టకలమర్రి నుంచి దేవనకొండకు వెళుతున్నారు. అంతా హ్యాపీగా సందడి చేసుకుంటూ వెళుతుండగా. పుట్టకలమర్రి క్రాస్ వద్ద వెళ్లే ప్రధాన రహదారిలో బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంతో ఒక్కసారిగా వాహనం బోల్తా పడింది. ప్రమాదంలో 40 మందికి గాయాలయ్యాయి.క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే ఆలూరు ఎమ్మెల్యే వీరపాక్షి హుటాహుటిన ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని కూలీలను పరామర్శించి వైద్యులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచనలు ఇవ్వడం జరిగింది. వారిలో నలుగురిని పరిస్థితి విషమంగా ఉంది అని వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# జనసేనలో చేరిన శాలివాహన సంఘం నాయకులు,

**జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన**

**జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు**



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :**జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర/శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పీవీబీ సుబ్బయ్య ఆధ్వర్యంలో కర్నూలు శాలివాహన సంఘం నగర అధ్యక్షులు కె వి మధు శాలివాహన కమిటీ సభ్యులు కేసి నాగన్న,సంజీవయ్య,తిరుపతయ్య,కె.వి అశోక్ దాదాపు 100 మంది యువకులు మహిళలు పార్టీలో చేరి సభ్యత్వ తీసుకోవడం జరిగింది. వారికి జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు జనసేన కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సామాన్యులకు మధ్యతరగతి వారికి సభ్యత్వం ద్వారా భద్రత కల్పించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు. జనసేన పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ఈరోజు అధికారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నదని అన్నారు, కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ.ప్ర రాష్ట్ర వాల్మీకి/బోయ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ తోళ్ళ మంజునాద్ పాణ్యం నియోజకవర్గ నాయకులు్. బజారి ,ఖ. షబ్బీర్ ,దీ. సుధాకర్ ,హుస్సేన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# రంజాన్ మాసం ఆత్మ శుద్ధికి అవకాశం



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :**రంజాన్ మాసంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆహారాన్ని వదిలేయడం అంటే శరీరక నియంత్రణ తో పాటు ఆలోచనలను శుద్ధి చేసుకోవడం, చెడు మాటలను కట్టడి చేసుకోవ దం, మంచి ప్రవర్తనను మెరుగుపరుచుకోవడం రంజాన్ మాసం ఎంతో పుణ్యం కాల మాస అని కర్నూలు సహాయ కార్మిక అధికారులు ఆర్ కేశన్న, కె హేమాద్రి లు కర్నూలు నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో విశాఖపట్నం విశ్రాంత ఆర్డిఓ దూదేకుల హుస్సేన్ సాహెబ్, దూదేకుల హుస్సేనమ్మ కుటుంబ సభ్యులు రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న నిరుపేద ముస్లిం మహిళలకు ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులను రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక శాఖ అధికారులు కేశన్న హేమాద్రి లు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి ప్రార్థన, ప్రతి సద్భావన, సహనం మన వ్యక్తిత్వాన్ని మలిచే శక్తిగా మారాలని, నిజాయితీ, కరుణ, న్యాయం, సహనం వంటి విలువలు మన దైనందిన జీవితంలో ప్రతిబింబించినప్పుడే జీవిత సార్థకతకు చేరువవుతుందని తెలిపారు.

# కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు కాటాల తనిఖీ

**కమిటీ వైస్ ఛైర్మన్ డైరెక్టర్లు**



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు కాటా ల తనిఖీ చేసిన పాలక వర్గం కమిటీ వైస్ ఛైర్మన్ డైరెక్టర్లు. మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు తెస్తున్న రైతులకు ధరలు తూకాల పట్ల అవగాహన కల్పించారు. ఏలాంటి అవకత వలు జరగకుండా పరిశీలించారు వైస్ ఛైర్మన్ శేషగిరిశెట్టి మాట్లాడుతూ వాము కందులు అత్యధికంగా వస్తున్నాయని వ్యాపారులు సరైన ధరలకు కొనుగోలు చేసే విధంగా చూడాలని రైతు సంతృప్తి ధ్యేయంగా అందరూ కృషి చేస్తామని అంటూ , అలాగే మార్కెట్ యార్డ్ అధికారులు సిబ్బంది పర్యవేక్షణ చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కాశపోగు సువార్తమ్మ , జయశ్రీ యాదవ్, గాండ్ల శ్రీధర్, మహమ్మద్ అలీ, మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే-డ్రైడే కార్యక్రమములో డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** ముజఫర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని జానకి నగర్ లో జరుగుచున్నఫ్రైడే -డ్రైడే కార్యక్రమములో డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి పాల్గొన్నారు ,,అనంతరం మాట్లాడుతూ నీరు నిల్వ ఉంచిన తోటలు మరియు ఇతర పాత్రలు మూసి ఉంచాలని,వారానికి ఒకసారి నిటి తొట్టెలను ఇతర పాత్రలను శుభ్రంగా కడిగి తుడిచి మరలా నీరు నింపుకోవాలని తెలిపారు.చిన్నారులకు, వృద్ధులకు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కనుక వారి పట్ల పెద్దలు మరింత జాగ్రత్త పాటించాలి, దోమతెరలలో చిన్నారులు పడుకొనివ్వాలి. వారి చేతులకు, కాళ్ళకు దోమలు కుట్టకుండా చూసుకోవాలి. పగటిపూట దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకవాలి ,ఈడీస్ దోమలు కాటు మూలంగా డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుంది, ఈదోమలు పగటిపూటనే కుడుతాయి , అందుకు రాత్రి పూటతో పాటు పగటి పూట కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించి నారు, ఈడీస్ దోమలు మంచి నీటిలో పెరుగుతాయని ,ఇంటితో పాటు ఆవరణలో నీరు ఏక్కువ రోజులు నిల్వ లేకుండా చూసుకోవలసిన భాధ్యత మీ పై ఉందని తెలిపారు. చుట్టుపక్కన చెత్తను తీసివేయకుంటే అక్కడే నిలిచిన నీటి కారణంగా ఈడీస్ , ఈజిప్ట్ దోమలు వృద్ధి చెందుతాయని వాటి కాటు వల్ల డేంగి వ్యాధి సోకే అవకాశాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమములో , ,ఆరోగ్య కార్యకర్త మంజుల, ఆశా కార్యకర్త ప్రసన్న లక్ష్మి మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయించాలి

**ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్**







**సూర్య ఉదయం ఎమ్మిగనూరు :**ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పాత తాలూకా కేంద్రంలో జిల్లా ప్రధానకార్యదర్శి కే కాసింజి అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగినది.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి నాటూర్ రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రసివిల్స్ గా పిలవబడే డీఎస్సీ పరీక్షల్లో మెరిట్ ను సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికై పాతిక నుంచి 30 సంవత్సరాల సర్వీస్ చేసిన అనంతరం మళ్లీ ఇప్పుడు 2011 మునుపు నియమించబడ్డ ఉపాధ్యాయులు టెట్ అర్హత పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనడం అశాస్త్రీయమని సదరు పరీక్ష నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలన్నారు. అలాగే జులై 2023 నుండి 12వ పిఆర్సి అమలు కావలసి ఉండగా గడువు ముగిసి 30 నెలల దాటిన నేటికీ కనీసం పిఆర్సి కమిషన్ను కూడా నియమించకపోవడం శోచనీయం. వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరల ఇండెక్స్ ప్రకారం ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని విడుదల చేయాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను ప్రజల్లో భాగంగా చూడాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కాసింజి మాట్లాడుతూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, గత ప్రభుత్వం వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రివర్స్ పిఆర్సి తో ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను వంచన చేస్తుందన్నారు. అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు పై ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో చెప్పిన చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేడు ముఖ్యమంత్రి హోదాలో సిపిఎస్ రద్దు పై మాట్లాడకపోవడం సిపిఎస్ ఉద్యోగులను దగా చేయడమే అవుతుందన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలని, నెలవారి పదోన్నతులు పునరుద్ధరించాలని,ఈ హెచ్ ఎస్ అన్ని రకాల ఆస్పత్రులలో అన్ని రకాల వ్యాధులకు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ వర్తింపజేయాలన్నారుధర్నాకు పెన్షనర్ అసోసియేషన్ పక్షాన ట్రెజరర్ పోలుకంటయ్య సంఘీభావం తెలుపుతూ అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా వెంటనే చెల్లించాలని, పిఎఫ్ మరియు ఏపీ జి ఎల్ ఐ పేమెంట్ల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీనియర్ నాయకులు రంగన్న మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాపులు భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని, కేజీబీవీ టీచర్లకు ఎం టి ఎస్ వర్తింపచేయాలని, పి.ఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్ జి టి లకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీలను భర్తీ చేయాలని, మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణకు మునిసిపల్ ఉపాధ్యాయులనే ఎంఈవోలుగా నియమించాలని, పెన్షలర్లకు 70 సంవత్సరాలకు 10 శాతం 75 సంవత్సరాలకు 15% అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు పాపన్న, హేమంత్ కుమార్, వీరేష్, జట్టప్ప, రాష్ట్ర కౌన్సిలర్ పరశురాం, ఎమ్మిగనూరు అర్బన్ శాఖ అధ్యక్షులు రాఘవరెడ్డి, రూరల్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, బి కే శ్రీనివాసులు, మంత్రాలయం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ బాబు, రంగనాథ్ పెద్దకడబూరు మండల అధ్యక్షులు మురళీకృష్ణ, సీనియర్లు అంపయ్య, రామన్న, ఏం ఎన్ మల్లికార్జున, రంగన్న, కృష్ణమూర్తి, జగదీష్, బండ మల్లికార్జున, శివన్న, తెలుగు శ్రీనివాసులు, కనికే నాగరాజు, వెంకటేశ్వర్లు, పెన్షనర్ అసోసియేషన్ పక్షాన ట్రెజరర్ పోలుకంటయ్య, సుదర్శన్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీధర్, షాకీర్, భార్గవ్, మైలే మల్లికార్జున, కురువ మల్లికార్జున, విజయ్, ఓబులేషు, ధనరాజ్, భీమేష్, బి ఎన్ ప్రవీణ్, బండా వీరేష్, లక్ష్మీకాంత నాయుడు, బసవరాజు, వీరశేఖర్, మధు గౌడ్, ఉప్పర భీమేష్ ఉన్నది ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహసిల్దార్ గారికి మెమోరాండం సమర్పించడం

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పాత తాలూకా కేంద్రంలో జిల్లా ప్రధానకార్యదర్శి కే కాసింజి అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగినది.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి నాటూర్ రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రసివిల్స్ గా పిలవబడే డీఎస్సీ పరీక్షల్లో మెరిట్ ను సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికై పాతిక నుంచి 30 సంవత్సరాల సర్వీస్ చేసిన అనంతరం మళ్లీ ఇప్పుడు 2011 మునుపు నియమించబడ్డ ఉపాధ్యాయులు టెట్ అర్హత పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనడం అశాస్త్రీయమని సదరు పరీక్ష నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలన్నారు. అలాగే జులై 2023 నుండి 12వ పిఆర్సి అమలు కావలసి ఉండగా గడువు ముగిసి 30 నెలల దాటిన నేటికీ కనీసం పిఆర్సి కమిషన్ను కూడా నియమించకపోవడం శోచనీయం. వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరల ఇండెక్స్ ప్రకారం ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని విడుదల చేయాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను ప్రజల్లో భాగంగా చూడాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కాసింజి మాట్లాడుతూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, గత ప్రభుత్వం వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రివర్స్ పిఆర్సి తో ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను వంచన చేస్తుందన్నారు. అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు పై ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో చెప్పిన చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేడు ముఖ్యమంత్రి హోదాలో సిపిఎస్ రద్దు పై మాట్లాడకపోవడం సిపిఎస్ ఉద్యోగులను దగా చేయడమే అవుతుందన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలని, నెలవారి పదోన్నతులు పునరుద్ధరించాలని,ఈ హెచ్ ఎస్ అన్ని రకాల ఆస్పత్రులలో అన్ని రకాల వ్యాధులకు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ వర్తింపజేయాలన్నారు. ధర్నాకు పెన్షనర్ అసోసియేషన్ పక్షాన ట్రెజరర్ పోలుకంటయ్య సంఘీభావం తెలుపుతూ అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా వెంటనే చెల్లించాలని, పిఎఫ్ మరియు ఏపీ జి ఎల్ ఐ పేమెంట్ల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీనియర్ నాయకులు రంగన్న మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాపులు భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని, కేజీబీవీ టీచర్లకు ఎం టి ఎస్ వర్తింపచేయాలని, పి.ఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్ జి టి లకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీలను భర్తీ చేయాలని, మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణకు మునిసిపల్ ఉపాధ్యాయులనే ఎంఈవోలుగా నియమించాలని, పెన్షలర్లకు 70 సంవత్సరాలకు 10 శాతం 75 సంవత్సరాలకు 15% అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు పాపన్న, హేమంత్ కుమార్, వీరేష్, జట్టప్ప, రాష్ట్ర కౌన్సిలర్ పరశురాం, ఎమ్మిగనూరు అర్బన్ శాఖ అధ్యక్షులు రాఘవరెడ్డి రూరల్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, బి కే శ్రీనివాసులు, మంత్రాలయం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ బాబు, రంగనాథ్ పెద్దకడబూరు మండల అధ్యక్షులు మురళీకృష్ణ, సీనియర్లు అంపయ్య, రామన్న, ఏం ఎన్ మల్లికార్జున, రంగన్న, కృష్ణమూర్తి, జగదీష్, బండ మల్లికార్జున శివన్న, తెలుగు శ్రీనివాసులు, కనికే నాగరాజు వెంకటేశ్వర్లు, పెన్షనర్ అసోసియేషన్ పక్షాన ట్రెజరర్ పోలుకంటయ్య, సుదర్శన్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీధర్, షాకీర్, భార్గవ్, మైలే మల్లికార్జున, కురువ మల్లికార్జున, విజయ్, ఓబులేషు, ధనరాజ్, భీమేష్, బి ఎన్ ప్రవీణ్, బండా వీరేష్ లక్ష్మీకాంత నాయుడు బసవరాజు, వీరశేఖర్, మధు గౌడ్, ఉప్పర భీమేష్ ఉన్నది ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కి మెమోరాండం అందచేశారు.

## శత చండీ మహాయాగం కార్యక్రమంలో మందడి శ్రీనివాస్ రావు





**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:**శుక్రవారం ఉదయం కే పి హెచ్ పి డివిజన్ భగత్ సింగ్ నగర్ ఫేస్ 1 లోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శత చండీ మహాయాగం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. ఈ నేపథ్యంలో వేద పండితులు మందడి శ్రీనివాసరావు ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలకు సంబంధించి సహాయ సహకారాలు


**కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తాం**





**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:** భారతీయ జనతా పార్టీ బాలనగర్ డివిజన్ మైనారిటీ మహిళా నాయకురాలు సమీనా బేగం కూతురు పదవ తరగతి చదువుతున్న అయూష బేగం బాక్సింగ్ పోటీలో ఒకటి సిల్వర్, రెండు గోల్డ్ మెడల్స్, అతి తక్కువ సమయంలో సాధించిన అయోష ను కూకట్పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు ని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆమెను శాలువాతో సన్మానించి కేంద్ర ప్రభుత్వం ద్వారా స్పోర్ట్స్ కు సంబంధించి సహాయము కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తామని మాట ఇచ్చారు. మా నినాదం సబ్కా సాత్, సబ్కా వికాస్, అందరూ సమానమే అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్ సూర్య ప్రకాష్ రావు, డివిజన్ మాజీ అధ్యక్షులు జి ఆర్ రమేష్, మాజీ మహిళా అధ్యక్షురాలు శివరంజని, డివిజన్ జనరల్ సెక్రెటరీ మధు, ప్రదీప్ రెడ్డి, సంధ్య, రూప తదితర నాయకులు, నాయకురాలు, పాల్గొన్నారు.

# క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి



**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:** బాలనగర్ డివిజన్కు చెందిన ఆయేషా ఇటీవల మహబూబ్ నగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని స్వర్ణ, రజత పతకాలు సాధించి విజేతగా నిలిచింది. తన భవిష్యత్ క్రీడా ప్రస్థానానికి సహాయసహకారాలు అందిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని శుక్రవారం ఆమె మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయేషాను హృదయపూర్వకంగా అభినందిస్తూ, క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల, నియమం ఉంటే జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించగలవని ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్, శివరంజని, రూప, మధు, పష్యం శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, అనిల్, ఆయేషా కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ లో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ఓరియంటేషన్ డ్రైవ్









**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:**సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ – సైబర్ సెక్యూరిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో శుక్రవారం పరిశ్రమ–గుర్తింపు పొందిన ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ఓరియంటేషన్ డ్రైవ్ నిర్వహించబడింది. సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు క్లౌడ్ టెక్నాలజీలలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్‌లతో విద్యార్థులను సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో ఐబీఎం, ఫౌండేషన్ మరియు రోబోకలామ్ టెక్నాలజీస్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్స్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి అధ్యక్షత వహించారు. సర్టిఫికేషన్–ఆధారిత అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు విద్యార్థులు గరిష్ఠ సంఖ్యలో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ సర్టిఫికేషన్‌లను పూర్తి చేయాలని ప్రోత్సహించారు. ఇది వారికి ప్రయోజనం చేకూరుస్తుంది మరియు వారి ఉపాధిని పెంచుతుంది అని చెప్పారు. ఈ సెషన్‌లో పరిశ్రమ మరియు విద్యాసంస్థల నుండి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. ఐబీఎం మరియు హెచ్పి కంపెనీలతో పనిచేసిన అనుభవం ఉన్న మీర్ అహ్మద్ సైబర్ సెక్యూరిటీ, ఏ ఐ మరియు క్లౌడ్ టెక్నాలజీస్‌లో ఉద్భవిస్తున్న ధోరణులపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ప్లాట్‌ఫామ్ ద్వారా లభించే నిర్మాణాత్మక అభ్యాస మార్గాలు, ఆచరణాత్మక అనుభవం మరియు పరిశ్రమ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ ప్రయోజనాలను రోబోకలామ్ వ్యవస్థాపకుడు & డైరెక్టర్ మొహమ్మద్ సాజిద్ హైలైట్ చేశారు. ఫౌండేషన్ నుండి ఎగ్జిక్యూటివ్, ఇల్మా ఆరిఫ్ డిజిటల్ నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి మరియు పరిశ్రమ–విద్యా భాగస్వామ్యాల ద్వారా యువతకు సాధికారత కల్పించడానికి చీరూజావీ యొక్క సహకార ప్రయత్నాల గురించి మాట్లాడారు. డాక్టర్ లయీక్ అహ్మద్ నిరంతర నైపుణ్యాభివృద్ధి, నైతిక పద్ధతులు మరియు అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌లో వృత్తిపరమైన సంసిద్ధత యొక్క ప్రాముఖ్యతపై సమావేశంలో ప్రసంగించారు. ఓరియంటేషన్ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జలమండలి డైరెక్టర్ ను కలిసిన మాజీ కార్పొరేటర్ సబిహ





**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:**కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ శుక్రవారం జలమండలి డైరెక్టర్ నారాయణ ని, జనరల్ మేనేజర్ హరిశంకర్ ని, మేనేజర్ అన్వేత్ ని కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అల్లాపూర్ మరియు గాయత్రి నగర్ డివిజన్ల బస్తీ అసోసియేషన్ ప్రతినిధుల వినతిపత్రాలను సమర్పిస్తూ, బస్తీలలో నెలకొన్న తాగునీటి సరఫరా, డ్రైనేజీ మరియు ఇతర ప్రాథమిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించిన అధికారులు, వాటిని సమగ్రంగా పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జుబేరుద్దీన్ పాల్గొన్నారు. .

# మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ

**రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు ఉద్యమ చరిత్ర ఇదే**

**కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ**

**ఇప్పటికే వనం వీడి జనంలోకి వచ్చిన ఆ పార్టీ టాప్ లీడర్లు**

**తెలంగాణలో పూర్తిగా బలహీనపడిన పార్టీ**



తెలంగాణ ప్రాంతంలో విప్లవానికి ఊపిరి పోసిన రైతాంగ సాయుధ పోరాటం, నిజాం కాలం నాటి నుంచి మలి దశలో మావోయిస్టు ఉద్యమ విస్తరణ వరకు ఈ గడ్డపై తుపాకీ గొట్టం వినిపించని రోజు లేదు. కానీ కాలక్రమేణా మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ నేడు మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆవిర్భవించింది. ఉమ్మడి రాష్ట్రంలో వెట్టిచాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా మొదలైన సాయుధ రైతాంగ పోరాటం, ఈ గడ్డపై విప్లవ బీజాలుగా ఏర్పడింది. ఆ తర్వాత మరో దశకంలో కొండపల్లి సీతారామయ్య నేతృత్వంలోని పీపుల్స్‌వార్ గ్రూప్ ఈ ప్రాంతాన్ని తన కంచుకోటగా మార్చుకుంది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలు విప్లవ భావజాలానికి కేంద్ర బిందువులయ్యాయి. వేలాది మంది యువత అడవి బాట పట్టి, సాయుధ పోరాటమే సమస్యలకు పరిష్కారమని నమ్మారు. అప్పటి నుంచి తాజా పరిణామాల వరకు ఓసారి మావోయిస్టు ఉద్యమ చరిత్రను పరిశీలిద్దాం.

**అడవులు, కొండలను కంచుకోటగా మార్చుకుని :** మావోయిస్టులు ఒకానొక దశలో ఉమ్మడి రాష్ట్రంలో పలు గ్రామాల్లో 'జనతన సర్కార్' పేరుతో సమాంతర ప్రభుత్వాలను నడిపారని గతంలోనే పోలీస్ అధికారులు గుర్తించారు. భూ పంపిణీ, గిరిజన సమస్యల పరిష్కారం లాంటి అంశాలతో ప్రజల్లో పట్టు సాధించారు. పోలీస్ నిఘా ఉన్నప్పటికీ, దట్టమైన అడవులు, కొండలు మావోయిస్టులకు రక్షణ కవచాలుగా మార్చుకున్నారు. దీంతో పోరాటంతోనే అన్ని రకాల సదుపాయాలు వస్తాయినే భావనను అదివాసులు, ప్రజల్లో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు కల్పించారు. మావోలు ప్రధానంగా భూ సంస్కరణలు, గిరిజన హక్కులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం, అడవుల్లో పోలీసుల కూంబింగ్ నిలిపివేత తదితర అంశాలపై అప్పటి వైఎస్సార్ ప్రభుత్వంలో చర్చలు జరిగాయి. మొదటి విడత చర్చలు జరిగాక, భూ సంస్కరణల వంటి అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడం, పరస్పర దాడుల నేపథ్యంలో ఈ చర్చలు విఫలమయ్యాయి.

**ఆపరేషన్ కగార్‌తో చెల్లాచెదురైన మావోలు :** 2005 జనవరి నాటికి చర్చల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. మావోయిస్టులు తిరిగి అడవుల్లోకి వెళ్లిపోయారు. వైఎస్ఆర్ ప్రభుత్వం మావోయిస్టులపై మళ్లీ నిషేధాన్ని విధించింది. పోలీసులు మునుపెన్నడూ లేనంత తీవ్రంగా కూంబింగ్ నిర్వహించారు. 2005 సెప్టెంబర్‌లో మావోయిస్టు నేత ఆర్కేపై దాడి జరగగా, చిట్టాల ఎన్‌కౌంటర్ నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారు. అదే సమయంలో కీలక నేతలు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గ్రేహౌండ్స్ దళాల గాలింపు చర్యలను తక్షణమే నిలిపివేయాలని కూడా కోరారు. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వం మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గించడానికి రెండు పద్ధతులతో చర్యలను చేపట్టింది.ప్రపంచంలోనే అత్యుత్తమ అటవీ యుద్ధ తంత్రం తెలిసిన గ్రేహౌండ్స్ దళాలను బలోపేతం చేయడం ద్వారా మావోయిస్టుల షెల్టర్లను, రిక్రూట్‌మెంట్‌ను దెబ్బకొట్టారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో బలమైన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాకపోకలను అడ్డుకున్నారు. కేవలం బల ప్రయోగంతోనే కాకుండా, ప్రజల కనీస అవసరాలు తీర్చడం ద్వారా వారు మావోయిస్టులకు దూరం అవుతారని అధికారులు భావించారు. అప్పటి నుంచి ప్రతి గ్రామంలో ఇంటికి తాగునీరు అందజేశారు. అట్టడుగు వర్గాలకు ఆర్థిక భరోసాను ప్రభుత్వం ఇచ్చింది. లోతట్టు గ్రామాలకు తారు రోడ్లు వేయడం ద్వారా గిరిజనులను ప్రధాన స్రవంతికి దగ్గర చేసింది. దీంతో పోలీసుల గస్తీ కూడా సులభమైంది. అలాగే కేంద్ర ప్రభుత్వం అపరేషన్ కగార్ పేరుతో మావోయిస్ట్ పార్టీని పూర్తిగా నిర్మూలించాలని భావించింది.

**వనం వీడి జనంలోకి :** ప్రస్తుతం తెలంగాణలోని మెజారిటీ జిల్లాల్లో మావోయిస్టుల ఉనికి లేకుండా పోయింది. మావోయిస్టు పార్టీకి అత్యంత బలమైన పునాదులు వేసిన నేతలే ఇప్పుడు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావడం విశేషం. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌ఛార్జి దేవ్‌జీ, సెంట్రల్ కమిటీ సభ్యుడు రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు (దామోదర్), కీలక నేత నూనె నర్సింహ రెడ్డి లొంగిపోవడంతో రాష్ట్రంలో మావోయిస్టులకు దిశానిర్దేశం చేసే నాయకత్వం కనుమరుగైందని పోలీసులు చెబుతున్నారు.జగిత్యాల జిల్లాకు చెందిన ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి మావోయిస్ట్ పార్టీ సుదీర్ఘకాలం జనరల్ సెక్రటరీగా పని చేశారు. ప్రస్తుతం ఆయన ఎక్కడ ఉన్నారనే సమాచారం మాత్రం బయటకు రావడం లేదు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించిన గడువు కంటే ముందే తెలంగాణ రాష్ట్రం మావోయిస్టు రహితంగా మారింది. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, దీంతో అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఒకప్పుడు తుపాకుల మోతతో దద్దరిల్లిన తెలంగాణ అడవులు, నేడు అభివృద్ధి బాట పడుతున్నాయి. భావజాల వ్యాప్తి కోసం మావోయిస్టులు పట్టణ ప్రాంతాల్లో మేధావుల ద్వారా ప్రయత్నిస్తున్నారనే నివేదికల నేపథ్యంలో పోలీసులు ఇప్పటికీ అప్రమత్తంగానే ఉన్నారు. ఏది ఏమైనా తెలంగాణ చరిత్రలో విప్లవ అధ్యాయం క్రమంగా ముగిసి, సంక్షేమ అధ్యాయం మొదలైందని చెప్పవచ్చు.

# నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు

**బ్యాంకు మేనేజర్ సహా నలుగురి అరెస్ట్**




**సూర్య ఉదయం ప్రతినిధి సైబరాబాద్ కూకట్ పల్లి :**నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్‌కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని, 'స్టార్ అగ్రో ఇండస్ట్రీస్' పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు.ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు.ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా ఎఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# మెట్రో అప్పులు తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు

**రుణాల పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు**

**మెట్రో ఆపరేషన్స్ బాధ్యతలు ఏప్రిల్ నుంచి ఇక ప్రభుత్వానివే**

**రూ.15 వేల కోట్లతో స్వాధీనం చేసుకోనున్న సర్కార్**

**కేంద్రం సహకరిస్తే రెండో దశ మెట్రో పనులు వేగంగా పూర్తయ్యే అవకాశం**



మెట్రో రైలు నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం చేపట్టనుంది. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మెట్రో కొనుగోలుకు ఆమోదం లభించడంతో తదుపరి చర్యలకు సర్కారు సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో మెట్రోపై ఉన్న అప్పులే ప్రభుత్వానికి అతి పెద్ద సవాలు కానున్నాయి. ప్రస్తుతం ఉన్న అప్పులకు వడ్డీ రేటు అధికంగా ఉంది. ఇది సర్కారుకు అదనపు భారం కానుండటంతో దీనిని తగ్గించుకునేందుకు రుణాల పునర్ వ్యవస్థీకరణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.సుమారు 20 ఏళ్ల కాల పరిమితితో తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు సేకరించేందుకు ఆర్థిక సంస్థలతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐ.ఆర్.ఎఫ్.సీ)తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఈ సంస్థ ఇచ్చే రుణాలకు 8 శాతం వడ్డీ ఉంటుంది. ఇంతకంటే తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే అవకాశాలపైనా అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కేవలం ఆర్థికపరమైన సవరణ మాత్రమే కాదని, మెట్రో ప్రాజెక్టు భవిష్యత్తును నిర్దేశించే చర్య అని అధికారులు పేర్కొంటున్నారు.

**ఆదాయం తగ్గినా, అప్పుల భారం మాత్రం తగ్గలేదు :**

తొలి దశ మెట్రో నిర్మాణ పనులను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టారు. ప్రాజెక్టు వ్యయం రూ.15 వేల కోట్లు కాగా, అందులో సుమారు రూ.13 వేల కోట్లు రుణాలు సేకరించారు. వీటికి వడ్డీ రేటు 8 శాతం ఉండటంతో ఏటా రూ.వందల కోట్లు వడ్డీలకే సరిపోతున్నాయనే వాదనలున్నాయి. కొవిడ్ సమయంలో ప్రయాణికుల నుంచి ఆదాయం తగ్గినా, అప్పుల భారం మాత్రం తగ్గలేదు. దీంతో రుణాలు చెల్లించడం నిర్వహణ సంస్థకు భారంగా మారింది.ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మెట్రో నిర్వహణ నుంచి ప్రైవేటు సంస్థ తప్పుకోవడంతో ప్రభుత్వమే బాధ్యత తీసుకునేందుకు ముందుకొచ్చింది. అప్పులను పునర్ వ్యవస్థీకరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 8 శాతం వడ్డీని 6 నుంచి 6.5 శాతం వరకు తగ్గించే ప్రయత్నం, రీ ఫైనాన్సింగ్ ద్వారా ఎక్కువ వడ్డీ ఉన్న రుణాలను తక్కువ వడ్డీతో తీసుకున్న రుణాల ద్వారా చెల్లించడం, బకాయిల కాల పరిమితిని 20 ఏళ్ల నుంచి 25-30 ఏళ్లకు పెంచడం వంటి చర్యల ద్వారా వార్షిక రుణ చెల్లింపుల భారాన్ని కొంత మేర తగ్గించుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని అధికారులు పేర్కొంటున్నారు.

**వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు బాధ్యతలు :**

ప్రభుత్వమే అప్పుల చెల్లింపునకు నేరుగా బాధ్యత వహిస్తున్నందున తక్కువ వడ్డీ రేటుకు రుణాలు పొందే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వడ్డీ భారాన్ని తగ్గించుకుంటే, ఆర్థికంగా మెట్రో నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ప్రయాణికుల ఛార్జీలతో పాటు వాణిజ్య ప్రకటనలు, స్థలాల అద్దెలు, మెట్రో పరిధిలో ఉన్న 260 ఎకరాల భూముల లీజు, వేలం పాట ద్వారా ఎక్కువ మొత్తం నిధులు సమీకరించుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంటున్నారు. తొలి దశ మెట్రో ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ప్రాజెక్టుకు బదిలీ అయిన భూములపైనా కీలక చర్చ జరుగుతోంది. ఒప్పందం ప్రకారం కేటాయించిన భూముల్లో కొంత మెట్రో ట్రాక్‌లకు, ట్రాన్సిట్ ఓరియంటెడ్ డెవలప్‌మెంట్(టీవోడీ) ప్రాజెక్టులకు, మాల్స్ అభివృద్ధికి కేటాయించారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత వినియోగంలో లేని భూములు ప్రభుత్వానికి వచ్చినా ఇప్పటికే మాల్స్ నిర్మాణం చేసిన భూములు, ఇతర ప్రైవేటు ఏజెన్సీల చేతిలో ఉన్న భూములపై ప్రభుత్వం సమీక్షించే అవకాశం ఉంది. వాణిజ్య ఆస్తులపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది.

**ప్రభుత్వ ఆలోచన కూడా అదే :**

ప్రస్తుతం మెట్రో నిర్వహణ పక్కాగా జరుగుతోంది. మెట్రో 99 శాతం సమయపాలన పాటిస్తోంది. రోజూ లక్షలాది మంది ప్రయాణికులను మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరవేస్తోంది. దీనిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా సేవలకు అంతరాయం లేకుండా అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులను కొనసాగించాలనే దిశగానే ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. ఆపరేషన్లు, నిర్వహణలో నైపుణ్యం ఉన్న సంస్థతో మరో ఏడాది పాటు ఒప్పందం కొనసాగించే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం.ఆటోమేటెడ్ ట్రైన్ కంట్రోల్, కమ్యూనికేషన్ ఆధారిత వ్యవస్థల నిర్వహణకు ప్రభుత్వం వద్ద సాంకేతిక నిపుణులు లేనందున ఇప్పుడు ఉన్న బృందాలనే కొనసాగించనున్నట్లు తెలుస్తుంది. పీపీపీ పద్ధతిలో నిర్మితమైన మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే దేశంలోనే అతిపెద్ద లావాదేవీల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని అధికారులు అంటున్నారు. ఆర్థిక సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని, విస్తరణ ప్రణాళికలను వేగవంతంగా పూర్తి చేస్తే మెట్రో రవాణా రంగంలో దేశానికే తెలంగాణ మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంటుంది.

**రెండో దశ మెట్రోకు రూ.24 వేల కోట్ల ఖర్చు :**

మెట్రో విస్తరణకు సంబంధించి రెండో దశ ప్రణాళిక కీలక దశలో ఉంది. మొత్తం 5 కారిడార్లతో సుమారు 76 కిలోమీటర్ల మేర మెట్రో సేవలు విస్తరించాలని ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందుకోసం సుమారు రూ.24 వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో పాటు అదనంగా మరో 86 కిలోమీటర్ల మెట్రో విస్తరణ ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా, నిర్వహణ మొత్తం ఒకే సంస్థ ఆధ్వర్యంలో ఉండాలనే నిబంధన పెట్టింది. దీంతో తొలి దశ మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. కేంద్రం సహకరిస్తే రెండో దశ మెట్రో పనులు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

# కేపిహెచ్ బి లో వాటర్ అవేర్నెస్ ప్రోగ్రాం







**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:**కేపిహెచ్ బి కాలనీ ఫేస్ వన్ & టు రోడ్ నెంబర్ 5 లో బస్తి బాట వాటర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాటర్ వర్క్స్ అఫీషియల్స్ డైరెక్టర్ నారాయణ, జనరల్ మేనేజర్ హరీష్ శంకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ త్రినాధ రావు లు లైన్మెన్ అండ్ టెక్నికల్ స్టాఫ్ పాల్గొన్నారు. వీళ్లతో పాటు కేపీహెచ్బీ కాలనీ ఫేస్ వన్ అండ్ టు కమిటీ మెంబర్స్ శ్రీకాంత్ రెడ్డి, సాంబయ్య, హేమ సుందర్ రాజి రెడ్డి, నాగేశ్వరరావు, నందకుమార్ లు వాళ్లకి స్వాగతం పలుకుతూ కాలనీలో ఉండే సమస్యలపై సలహాలు సూచనలు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కి ఇవ్వడం జరిగింది. అలాగే వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ వాళ్లు ఇంటింటికి తిరిగి వాటర్ ఎవేర్నెస్ ప్రోగ్రాం తో పాటు వాటర్ ప్రెషర్ చెక్ చేయడం జరిగింది. అలాగే మోటార్స్ పెట్టవద్దు అని రెసిడెన్స్ కి సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే రెస్టారెంట్స్ కూడా మోటార్స్ లేకుండా నీళ్లు వచ్చే విధంగా హై ప్రెషర్ తో వాటర్ రిలీజ్ చేయాలి అని వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ వారిని కోరడం జరిగింది. అలాగే ఈ రానున్న వేసవి కాలంలో కూడా వాటర్ విడుదల ఎక్కువ సమయం ఇవ్వాల్సిందిగా కోరారు. వీటితోపాటు ప్రజలు డ్రైనేజ్ సమస్యపై కూడా అలాగే దృష్టి సాదించాలి అని వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కి సూచించారు. వీటితోపాటు వాటర్ ని వేస్ట్ చేయద్దు అని అవసరం మేరకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ రెసిడెన్స్ అందరికీ కూడా ఈ అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ విజయవంతంగా నిర్వహించినందుకు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కెపిహెచ్బి కాలనీ ఫేస్ 1 అండ్ 2 ప్రజానీకానికి ముఖ్యంగా రోడ్ నెంబర్ 5 లో ఉండే రెసిడెన్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# సమాజ సేవకు మరియు రాష్ట్రాభివృద్ధికి బీజేపీ వేదిక





**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:**అఖిలభారత ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అత్తికారి మల్లేశ్ ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలో పార్టీలో చేరిన శుభ సందర్భంగా, శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మల్లేశ్ ని పార్టీలోకి హృదయపూర్వకంగా స్వాగతించి, సమాజ సేవకు మరియు రాష్ట్రాభివృద్ధికి బీజేపీ వేదికగా మరింత విస్తృతంగా సేవ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకున్నందుకు అభినందించారు. మంచి నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. అనంతరం మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించడమే పార్టీ లక్ష్యమని, మల్లేశ్ చేరికతో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, బాలనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రమేష్, బిజెపి సీనియర్ నాయకులు శివరంజని, రూప, అర్జున్, సురేందర్, బోయిరాజులు, కుమార్, బాలస్వామి, రాము, అనిల్, వినోద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వాహన చోదకులకు ఉచిత కంటి పరీక్షలు

**సైబరాబాద్ పోలీసుల ఫేజ్ 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు**




**సూర్య ఉదయం ప్రతినిధి సైబరాబాద్ కూకట్ పల్లి :**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీ ఎస్సీ) ఆధ్వర్యం లో గచ్చిబౌలి వట్టి నాగులపల్లిలోని ఎం ఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈరోజు 'అరైవ్ అలైవ్ క్యాంపెయిన్2026' ఫేజ్2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ తమ ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ద్వారా లారీలు, టిప్పర్, డీసీఎం, బస్సులు తదితర హెవీ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 220 మంది భారీ వాహన చోదకులకు అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు పరీక్షలు నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. యుద్ధాలలో మరణించిన వారి కంటే ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా కంటి చూపు లోపం ఉన్నప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం అధికమని, లాంగ్ డిస్టెన్స్, షార్ట్ డిస్టెన్స్, సైడ్ విజన్ బ్లర్ వంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనకు మన కుటుంబ సభ్యులు ఎంత ముఖ్యమో, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనదారులు కూడా అంతే ముఖ్యమని భావించి ప్రతిఒక్కరూ బాధ్యతతో 'డిఫెన్సివ్ డ్రైవింగ్ టెక్నిక్స్' పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ డీసీపీ-రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే పిల్లియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు సంవత్సరాలు పైబడిన పిల్లలకు సైతం ఇది వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చాలామంది హడావిడిలో హెల్మెట్ మర్చిపోయామని లేదా జుట్టు రాలుతుందని ఇతర సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు.ట్రాఫిక్ డీసీపీ - శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ.. దూరం, దగ్గర, పక్క వైపు చూసే చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రయాణం సురక్షితమన్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు చిన్నపాటి కంటి సమస్యలనైనా నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డీసీపీ - రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ - శేషాద్రిని రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హను మంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆదిమూర్తి, ఎస్సీఎస్సీ సీఈఓ నావెద్ ఖాన్, ప్రిస్టన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, ఆర్‌సీ పురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, కొల్లూరు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అప్పలనాయుడు, నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు ఆంజనేయులు, గచ్చిబౌలి ట్రాఫిక్ ఆర్ఐ లవ కుమార్ రెడ్డి, భారీ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.






# వీబీ జీ రామ్ జీ' నూతన చట్టం..

**ఏపీఓ చంద్రశేఖర్**




**సూర్య ఉదయం ప్రతినిధి :పెద్దకడబూరు** కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ జి రామ్ జీ' నూతన చట్టం అమల్లోకి వస్తు ంద ని పెద్దకడబూరు ఏపీఓ చం ద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మన్న తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయ న మీడియా సమావేశం నిర్వ హించారు.ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు 125 రోజుల వేతన హామీ ఉపాధి కల్పిస్తారు."2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం" అనే జాతీయ దార్శనికతకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధికి స్పష్టమైన మార్గాన్ని వేయడమే కొత్త పథకం లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది, ఈ కార్యక్రమంలో అధికారులు, ఖాదర్ భాష పాల్గొన్నారు.

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.

కొత్త ఫ్యాన్ కొనుగోలు

పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి





మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

### 1. యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1. యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

### 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, “కొండల యువరాణి”గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, “కొండల యువరాణి”గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

### కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

### ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

### 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.



# జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

## ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

### సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

### శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

### మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.

### సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

### ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృధా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

# గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %వ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.


**అర్ధ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

**భుజంగాసనము:** భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళ్ళు దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

# ఈ లక్షణాలు కనిపిస్తే కిడ్నీలు డేంజర్ లో ఉన్నట్లే - నిర్లక్ష్యం చేయద్దు




శరీరంలోని ప్రధాన భాగం కిడ్నీలు. కిడ్నీలు రక్తాన్ని శుభ్రం చేస్తాయి. మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, పలు ఇతర కారణాల వల్ల కిడ్నీల పనితీరును ప్రభావితం చేస్తుంది. దీంతో అనేక కిడ్నీ సమస్యలు వస్తాయి. కిడ్నీలు డ్యామేజ్ అయితే కొందరిలో లక్షణాలు ఏమీ బయటకు కనిపించవు. కానీ చాలా వరకు వ్యక్తులలో లక్షణాలను ముందుగానే పసిగట్టవచ్చు. ఆ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే తగిన సమయంలో చికిత్స తీసుకుని కిడ్నీలను రక్షించుకోవచ్చు. దీంతో కిడ్నీలకు కలిగే ప్రమాదం తప్పుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీల పనితీరు పైన మనకు ఎప్పటికప్పుడు స్పష్టమైన సంకేతాల అందుతాయి. వీటిని జాగ్రత్త గా గమనిస్తూ అవసరమైన చికిత్స తీసుకోవటం ద్వారా ముప్పు తప్పించుకోవచ్చు. కిడ్నీలు డ్యామేజ్ అయినప్పుడు లేదా డ్యామేజ్ అవుతున్న సమయంలో మూత్రంలో పలు మార్పులు కనిపిస్తాయి. ముఖ్యంగా తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట ఈ అవసరం మరింత ఎక్కువగా ఉంటుంది. మీకు షుగర్ లేకపోయినా తరచూ మూత్రం వస్తుందంటే మీ కిడ్నీల సమస్య ఉందని అనుమానించాలి. మూత్రంలో నురుగు వస్తున్నా జాగ్రత్త పడాలి. మూత్రంలో ప్రోటీన్ ఉంటే ఇలా నురుగు కనిపిస్తుంది. వాస్తవానికి ఇది ప్రమాదకరం. అలాగే కొందరికి మూత్రంలో రక్తం పడుతుంది. దీన్నే హెమటురియా అంటారు. ఇది కూడా ఒక ప్రమాదకరమైన స్థితిగానే భావించాలి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. %ూశ్రీంశీ =ఘుఄ% తిరుపతి వెళ్లే భక్తులకు ఊహించని వరం - ఇక నుంచి..!! కిడ్నీల సమస్యలు ఉన్న వారి శరీరంలో ద్రవాలు ఎక్కువగా పేరుకుపోతాయి. దీంతో వారి పాదాలు, చేతులు, మడమలు, కాళ్ల భాగాలు వాపులకు గురవుతాయి. కొందరికి ముఖం కూడా ఉబ్బిపోయి కనిపిస్తుంది. కళ్ల కింద కూడా వాపులు కనిపిస్తాయి. కిడ్నీలు డ్యామేజ్ అయ్యాయని చెప్పేందుకు ఇవి ప్రధానమైన సంకేతాలుగా భావించాలి. కిడ్నీ సమస్య ఉన్నవారికి నీరసం, అలసట ఉంటాయి. చిన్న పనిచేసినా విపరీతంగా అలసిపోతారు. వాతావరణం వెచ్చగా ఉన్నప్ పటికీ చేతులు, పాదాలు మాత్రం చల్లగా ఉంటాయి. శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతుంటాయి. కిడ్నీలు డ్యామేజ్ అయిన లేదా అవుతున్న వారిలో శరీరంలో టాక్సిన్లు అధిక మొత్తంలో ఉత్పత్తి అవుతాయి. చర్మం తరచూ దురదగా ఉంటుంది. పొడిబారి దురద పెడుతుంది. అలాగే ఆకలి లేకపోవడం, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం ఇవన్నీ కిడ్నీ డ్యామేజ్‌కు సంకేతాలుగా అర్థం చేసుకోవాలి. ఈ లక్షణాలు అయినా కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవటం ద్వారా కిడ్నీలను కాపాడుకొనే అవకాశం కలుగుతుంది.

# నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ!

## 'నైట్ టెర్రర్' వేధిస్తోందా?

## ఈ సమస్యకు పలు కారణాలున్నాయంటున్న నిపుణులు

## పలు జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందట



అర్ధరాత్రి.. అంతా గాఢనిద్రలో నిద్రిస్తున్నప్పుడు, కొంతమంది హఠాత్తుగా లేస్తారు. పక్కన ఎవరో ఉన్నట్లు అనిపించిందంటూ కంగారు పడుతుంటారు. నిద్రలో ఎవరో గొంతు నులిమినట్లుగా ఉందని భయపడతారు. ఈ పరిస్థితిని నైట్ టెర్రర్ లేదా స్లీప్ టెర్రర్ అంటారు. ఇది ఓ రకమైన 'స్లీప్ డిజార్డర్'గా నిపుణులు చెబుతున్నారు. అసలు నైట్ టెర్రర్‌కు కారణాలు ఏంటి? పిల్లల్లో ఈ సమస్య ఉంటే తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్నది ఇప్పుడు తెలుసుకుందాం!నైట్ టెర్రర్‌కు గురైన సమయంలో ఆ వ్యక్తి పూర్తిగా మేల్కొనరు. కానీ, భయంతో వణికిపోతారు. ఉదయం లేచాక ఆ విషయం గురించి స్పష్టంగా గుర్తుండదు. ఇది ఎక్కువగా చిన్న పిల్లల్లో కనిపిస్తుందంటున్నారు నిపుణులు. కొంతమంది పెద్దల్లోనూ తరచూ ఇలా జరుగుతూ ఉంటుందట. మానసిక ఒత్తిడి, ఆందోళన, అలసట, నిద్రలేమి దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నారు. కొన్నిసార్లు జ్వరం లేదా ఏదైనా అనారోగ్య సమస్య ఉన్నప్పుడు కూడా ఈ నైట్ టెర్రర్ కనిపించే అవకాశం ఉంది. రాత్రి భయాలు నిద్రలేమి, ఒత్తిడి, జ్వరం, కొన్ని మందులు లేదా అంతర్లీన నిద్ర రుగ్మతలతో ముడిపడి ఉంటాయని ంశ్రీవవజూటశీబఅఝఅశీఅ అధ్యయనం పేర్కొంది.

**లక్షణాలు :**

చెమటలు పట్టడం.

అరుపులు లేదా ఏడుపులు.

వేగంగా శ్వాస తీసుకోవడం

వేగవంతమైన హృదయ స్పందన రేటు.

వేగవంతమైన, హింసాత్మక కదలికలు (కొట్టడం).

నిద్రలో నడవడం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయని ఏశ్రీవజవశ్రీఋఅఎఏశ్రీఅఅఅఏ పేర్కొంది.

చాలాసార్లు పేషెంట్స్‌కి నిద్రలో భయం అనిపించడం, ఎవరో పక్కన ఉన్నట్టు, తమని పట్టుకుంటున్నట్టు అనిపించడం జరుగుతుంటుంది. మోస్ట్ ఆఫ్ టైమ్స్ ఈ సమస్యను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. నైట్ టైం బాగా నిద్రపోవడానికి కొన్ని మందులు ఇస్తాం. దీంతో ఈ ప్రాబ్లం సాల్వ్ అయిపోతుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ లాంటివి ఉంటే దగ్గరలోని సైకియాట్రిస్టును సంప్రందిస్తే మంచిది - డా. బోయనపల్లి ఫిలిప్ కుమార్, సైకియాట్రిస్ట్

**పిల్లల్లో ఈ సమస్య ఉంటే :**

నైట్ టెర్రర్ సమయంలో పిల్లలు నిద్రలోనే ఉంటారు. కాబట్టి, వారిని మేల్కొలిపే ప్రయత్నం చేయొద్దంటున్నారు నిపుణులు. వారిని నెమ్మదిగా బుజ్జగిస్తూ మళ్లీ పడుకోబెట్టాలని చెబుతున్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు పక్కన ఉండాలని సూచిస్తున్నారు.అలాగే, పిల్లలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలని చెబుతున్నారు. ఫోన్లు, టీవీలను ఎక్కువ సేపు చూడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.తగినంత నిద్ర ఉండాలని చెబుతున్నారు. అది కూడా రోజూ ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేయాలంటున్నారు.వయసు పెరిగే కొద్దీ ఎలాంటి చికిత్స లేకుండానే పిల్లల్లో స్లీప్ టెర్రర్ మాయమవుతుందని తెలియజేస్తున్నారు.ఒకవేళ స్లీప్ టెర్రర్ సమస్య తీవ్రంగా ఉంటే వైద్య నిపుణులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.నిద్ర భయాలు భద్రతా ప్రమాదానికి కారణమైతే, నిద్రకు అంతరాయం కలిగిస్తే, కాలక్రమేణా తగ్గకపోతే లేదా తరచుగా సంభవిస్తే చికిత్స అవసరం కావచ్చని ఝఎశీఏశ్రీఅఅఅఏ అధ్యయనం పేర్కొంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :** నైట్ టెర్రర్ సాధారణంగా కొంత సమయం మాత్రమే ఉంటుంది. ఈ సమస్య ఉన్నవారు వీలైనంత వరకు ప్రతిరోజు ఒకే సమయానికి నిద్రపోవడం మంచిదంటున్నారు నిపుణులు. 7 నుంచి 8 గంటల పాటు రాత్రి నిద్రపోయాలని చెబుతున్నారు. ఈ క్రమంలో రాత్రివేళ మొబైల్, టీవీ చూడడం తగ్గించాలని సూచిస్తున్నారు. యోగా, మెడిటేషన్ లాంటివి చేస్తే మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయని పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం కూడా మేలంటున్నారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే నైట్ టెర్రర్స్ తగ్గే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఇది ప్రమాదకరమైన సమస్య కాకపోయినా.. నిర్లక్ష్యం చేయవద్దంటున్నారు. ఒకవేళ తరచూ నిద్రలో భయం, ఆందోళన కలుగుతూ ఉంటే సంబంధిత నిపుణులు సంప్రదించాలని సలహా ఇస్తున్నారు. మీ సమస్యను వివరించి తగిన సూచనలు పాటించాలని తెలియజేస్తున్నారు.

# కాఫీ తాగితే లివర్ క్యాన్సర్ దూరం!

## నిపుణులు ఏమంటున్నారో తెలుసా

## కాఫీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు!

## మితంగా తీసుకోవాలని సూచన



ఉదయం లేవగానే కాఫీ తాగే అలవాటు చాలామందికి ఉంటుంది. ఇది నూతన ఉత్సాహాన్ని, ఏకాగ్రతను పెంచుతుంది. ఇంతే కాకుండా, శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటైన కాలేయానికి రక్షణ అందిస్తుందని పరిశోధనలు చెబుతున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!రోజువారీ కాఫీ వినియోగాన్ని రెండు కప్పులకు పెంచడం వల్ల, అత్యంత సాధారణ కాలేయ క్యాన్సర్ రకమైన 'హెపటోసెల్యులర్ కార్సినోమా' వచ్చే ప్రమాదం సుమారు 35 శాతం తగ్గుతుందని చీఝఅశీఋశ్రీ ాఅఎతీఋతీఎ శీట వీవఎఅఏఅఅవ అధ్యయనం పేర్కొంది. మద్యపానం, హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×) వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా ఈ ఫలితాలు సానుకూలంగానే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.దకాఫీ కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని ఎలా తగ్గిస్తుంది? : కాఫీ అనేది కేవలం కెఫీన్ ఉన్న పానీయం మాత్రమే కాదు. ఇందులో పాలీఫెనాల్స్, డైటెర్పెనెస్, సహజ యాంటీ ఆక్సిడెంట్లతో సహా వెయ్యికి పైగా జీవక్రియలకు ఉపయోగపడే సమ్మేళనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఈ సమ్మేళనాలు వాపును తగ్గించగలవని, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నిరోధించగలవని చెబుతున్నారు. అంతేకాదు, లివర్ ఫైబ్రోసిస్ అభివృద్ధిని నెమ్మదింపజేయగలవని, లివర్ ఎంజైమ్ స్థాయిలను మెరుగుపరుస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఫలితంగా, కాలేయ వ్యాధులు తీవ్రమైతే వచ్చే 'సిర్రోసిస్', కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని కాఫీ తగ్గిస్తుందట.

**పరిశోధనలు ఏమి చెబుతున్నాయి?**

1966 నుంచి 2007 మధ్య జరిగిన అధ్యయనాలపై ఆధారపడిన ఒక మెటా-విశ్లేషణ ప్రకారం, రోజుకు రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం 43% తగ్గుతుందని చీఝఅశీఋశ్రీ ాఅఎతీఋతీఎ శీట వీవఎఅఏఅఅవ అధ్యయనం పేర్కొంది.రోజుకు రెండు కప్పుల కెఫీన్ ఉన్న కాఫీ తాగడం వల్ల ఎజజ ప్రమాదం 27% తగ్గగా, అదే పరిమాణంలో కెఫీన్ లేని కాఫీ తాగడం వల్ల ప్రమాదం 14% తగ్గిందని దీవీజీ జీశీబతీఋశ్రీ ప్రచురించింది.ఎంత కాఫీ తాగాలి? : ఎంత తాగాలి అనేదానిపై అంతర్జాతీయంగా ఒకే విధమైన సిఫార్సు లేనప్పటికీ, మితంగా తీసుకోవడం వల్ల స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. రోజుకు రెండు నుంచి నాలుగు కప్పులు తాగితే ఆరోగ్యానికి మంచిదంటున్నారు. ఈ క్రమంలో ఫిల్టర్ కాఫీ అయినా, ఇన్‌స్టంట్ కాఫీ అయినా ఫలితం ఒకేలా ఉంటుందని అంటున్నారు. అయితే, అతిగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియలో అసౌకర్యం, నిద్రలేమి లేదా గుండె వేగం పెరగడం వంటి దుష్ప్రభావాలు కలగవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇవి వ్యక్తిగత సున్నితత్వంపై ఆధారపడి ఉంటాయని తెలియజేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే, మితంగా కాఫీ తాగడం అనేది కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఒక సులభమైన మార్గంగా పరిశోధనలు సూచిస్తున్నాయి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరట :**

**మద్యపానం, ధూమపానం :** లివర్ ఆరోగ్యం కోసం కాఫీ తాగుతున్నాం కదా అని మద్యపానం, ధూమపానం వంటివి కొనసాగిస్తే ఎలాంటి ప్రయోజనమూ ఉండదంటున్నారు నిపుణులు. కాఫీ వీటికి ప్రత్యామ్నాయం కాదని చెబుతున్నారు.

**వైద్య సలహా :** గుండె సమస్యలు, తీవ్రమైన ఆందోళన, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు లేదా గర్భిణులు కాఫీ విషయంలో డాక్టర్ల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**జీవనశైలి :** ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, సరైన బరువు మెయింటెయిన్ చేస్తూ, రెగ్యులర్‌గా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. ఇవన్నీ చేస్తూ కాఫీ తాగితే ఒక అదనపు రక్షణగా ఉంటుందని, అలానే భావించాలని సలహా ఇస్తున్నారు.

# మనో వికాసానికి




బాల సాహిత్యమే పునాదిమానవ జీవితానికి బాల్యం ఆధారభూతమైన దశ. ఈదశలో పిల్లల మనస్సు ఆకర్షణకు లోనవుతుంది, ఊహలకుగొప్ప స్థావరంగా ఉంటుంది. అలాంటి దశలో వారు చదివే, వినే, చూసే, అనుభవించే అంశాలే భవిష్యత్తు కాలంలో వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. పిల్లలు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రేమ, ఆహారం, స్వచ్ఛమైన గాలి, ఆటలు ఎంత అవసరమో కళలు, కథలు, కవితలు, సంగీతం కూడా అంతే అవసరం. బాలసాహిత్యం అనేది పిల్లల కోసం రాసేది. అలా రాసిన బాల సాహిత్యం పిల్లల్లో తమదైన ఊహాశక్తి, జ్ఞానం, నైతిక విలువలు, సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కథలు, కవితలు, నాటికలు, జానపద గాథలు, ఇతర రూపాల్లో లభించే బాల సాహిత్యం పిల్లల మానసిక, భావోద్వేగ, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుంది. నిజానికి బాల సాహిత్యం ఎదుగుతున్న పిల్లల జీవితాల్లో ఒక అమూల్యమైన సంపద. ఇది వారి మనసును ఆకర్షిస్తూ, విజ్ఞానాన్ని అందిస్తూ, నైతిక విలువలను నేర్పిస్తుంది. భవిష్యత్ సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి బాల సాహిత్యం ఎంతో ముఖ్యమైనది. పిల్లలను ఉత్తమ తరంగా, పౌర సమాజంగా సంసిద్ధం చేయడానికి బాల సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం. దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మనం పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందించవచ్చు. బాల సాహిత్యం చదువడం వల్ల పిల్లల్లో ఊహాశక్తి రెక్కలు కట్టుకొని ఎగురుతుంది. మాయాజాల కథలు, సాహస గాథలు వారిలో కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి. ఇవి వారి సృజనాత్మక ఆలోచనలను పెంచి, సమస్యలను వినూత్నంగా పరిష్కరించే సామర్థ్యాన్ని అందిస్తాయి.

బాల సాహిత్యం వివిధ రూపాల్లో ఉంటుంది. వాటిద్వారా వారిలో భాషా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. సరళమైన, ఆకర్షణీయమైన శైలిలో రాసిన కథలు, కవితలు వారి పఠన, రచన, శ్రవణ సామర్థ్యాలను మెరుగుపరుస్తాయి. బాలసాహిత్యం పిల్లలకు సత్యం, ధర్మం, సహానుభూతి, సహకారం వంటి నైతిక విలువలను కూడా నేర్పుతుందనే చెప్పవచ్చు. అలనాటి పంచతంత్రం, ఈసప్ కథలు వంటివి నీతి బోధనల ద్వారా పిల్లల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయి. వేమన, సుమతి పద్యాలు వాళ్లలో సృజనాత్మకతకు పాదులు వేస్తాయి. అమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలు చెప్పే కథలు, జానపద కథలు పాటల ద్వారా పిల్లలు తమ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకుంటారు. ఇది వారిలో సాంస్కృతిక గౌరవాన్ని, గుర్తింపును కలిగిస్తుంది. బాలలు కథలు, కవితలు, పాటలు చదువడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, ఓర్పు, పట్టుదల వంటి గుణాలు పెరుగుతాయి. బాల సాహిత్యం పిల్లల్లో సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను రూపొందిస్తుంది. సమూహ కథలు, స్నేహగాథలు పిల్లలకు సహకారం, జట్టు కృషి, టీం స్పిరిట్ పక్కవారి భావాలను గౌరవించడం లాంటి అంశాలను నేర్పుతాయి. అంతేకాదు, సైన్స్ విజ్ఞాన సంబంధిత కథలు, కవితలు శాస్త్రీయ పిల్లల్లో జ్ఞానాభిరుచిని పెంచుతాయి. కథల ద్వారా పిల్లలు వివిధ భావోద్వేగాలను అర్థం చేసుకుంటారు. దుఃఖం, సంతోషం, భయం వంటి భావాలను నియంత్రించడం నేర్చుకుంటారు. బాల సాహిత్యం పిల్లలకు వినోదాన్ని అందిస్తూనే ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది వారి మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుంది.

ఇట్లా బాలల గురించి బాలల సాహిత్యం సినిమాలు సాంస్కృతిక రంగం గురించి చాలా మాట్లాడతాం. కానీ, మన దేశంలో పిల్లల కోసం చేస్తున్నదేమిటి? ఎంత? అని ఆలోచిస్తే జరుగుతున్నది చాలా స్వల్పమనే చెప్పాలి. ముఖ్యంగా పిల్లల సృజనాత్మక రంగంలో జరుగుతున్న కృషి చాలా తక్కువ. మలయాళం, బెంగాలీ, కన్నడ, కొంత మరాఠీ భాషల్లో మాత్రం ఎన్నదగిన కృషి జరుగుతున్నది. తెలుగులో బాల సాహిత్యం విరివిగానే వస్తున్నప్పటికీ ఇంకా నాణ్యమైన రచనలు రావాల్సి ఉన్నది. మరోవైపు బాల సాహిత్యకారులను ద్వితీయస్థాయి సృజనకారులుగా కాకుండా వారికి ఇవ్వాల్సిన గుర్తింపు ఇవ్వాల్సి ఉన్నది. సాహిత్య విషయాలు ఇట్లా ఉంటే సిన్మా సంగతి మరింత దారుణం. పిల్లల కోసం ప్రత్యేకంగా తీసిన వందల బాలల సినిమాలు ముంబై చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ గోదాముల్లో స్తబ్ధంగా పడి ఉన్నాయి. ఇక మన హైదరాబాద్‌లో జరగాల్సిన అంతర్జాతీయ స్థాయి పిల్లల సినిమాల పండుగకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తిలోదకాలిచ్చేశాయి.ఈ స్థితిలో బాల సాహిత్యకారులు మరో అంశాన్ని గమనించాల్సి ఉన్నది. ఇవ్వాళ ప్రాథమికోన్నత విద్యాసంస్థలన్నీ ఇంగ్లీష్ మాధ్యమానికే మొగ్గు చూపుతున్నాయి. భవిష్యత్తులో ఉద్యోగాల కోసమైనా, మరి దేనికోసమైనా ఇంగ్లిష్ తప్పనిసరి అనే వాదంతో తెలుగు బోధన అపురూపమైపోయిందనే చెప్పాలి. ఇక ఐటీ తదితర రంగాల్లో ఉన్నవాళ్లకు తెలుగు చదువడమే గగనమైపోయింది. అందుకే బాలసాహిత్య సృజనకర్తలు కేవలం తెలుగులోనే రాసి ఊరుకోకుండా వాటికి ఆంగ్లానువాదాలను కూడా జతచేసి ప్రచురించగలిగితే ఈ రోజుల్లోని ఇంగ్లిష్ మీడియం స్కూళ్లల్లో వాటికి సముచితమైన స్థానం లభిస్తుంది.

టీవీల్లో, ఇంటర్నెట్‌లో ఇంగ్లిషుకే అలవాటు పడిపోతున్న బాలలకు ద్విభాషా పుస్తకాలు ఎంతో మేలు చేస్తాయి. ఈ దిశలో పెద్దపల్లి లాంటి ఒక మారుమూల ప్రాంతంలో జరిగిన ఒక ప్రయత్నాన్ని అందరి దృష్టికి తేవాలని ఉన్నది. పుల్లూరి జగదీశ్వర్‌రావు అనే బాల సాహిత్యవేత్త 'లిటిల్స్' అనే ఒక కథల పుస్తకాన్ని తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో రాసి ప్రచురించారు ఆయన ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో తహశీల్దార్‌గా పనిచేస్తున్నారు. విద్యాధికుడైన ఆయన పలు పత్రికల్లో కూడా వ్యాసాలు రాస్తారు. 'ఎడారి మొక్కలు' కథతో మొదలయ్యే ఈ కథా సంకలనంలో 24 కథలున్నాయి. అలతి అలతి మాటల్లో జీవకారుణ్యం, పర్యావరణం, జీవ వైవిధ్యం, కాలుష్యం వంటి అనేక అంశాలను కథలుగా ద్విభాషల్లో గుదిగుచ్చారు. ఈ కథలను చదివి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆకర్షితుడై 150 పేజీల 'లిటిల్స్' పుస్తకాన్ని తానే ముద్రించి పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లకు పంపిణీ చేయించారు. కలెక్టర్ శ్రీహర్ష రాసిన ముందుమాటలో 'పాఠశాల విద్యను అభ్యసిస్తున్న కాలం బాలబాలికలకు అత్యంత ముఖ్యమైన కాలం. వాళ్లు వ్యక్తులుగా రూపొందే క్రమం అక్కడే మొదలవుతుంది' అన్నారు. అది ముమ్మాటికీ నిజం. పుల్లూరి జగదీశ్వర్‌రావు వలె పిల్లల కోసం ద్విభాషా కథలు, కవితలు రాయడం, కలెక్టర్ శ్రీహర్ష లాగా ప్రోత్సహించి స్కూలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం రాష్ట్రమంతటా, అన్ని జిల్లాల్లోనూ జరగాల్సి ఉన్నది. అట్లయితేనే అర్థవంతమైన బాల సాహిత్యం అందుబాటులోకి వస్తుంది.

# అకస్మాత్తుగా కుంటుతున్నాడు..



మా బాబు వయసు మూడు సంవత్సరాలు. హుషారుగానే ఆడుకుంటాడు. ఇంతకుముందు ఎటువంటి ఆరోగ్య సమస్యలూ లేవు. అందరిలానే పరుగెత్తుతాడు, మాట్లాడతాడు. కానీ, వారం రోజులుగా తన నడకలో మార్పు కనిపిస్తున్నది. ఎందుకో కుంటుతున్నాడు. డాక్టర్‌కి చూపిస్తే.. నొప్పి ఉందని, కొన్ని నొప్పి తగ్గించే మందులు ఇచ్చారు. అవి వాడినా తగ్గలేదు. ఇప్పుడు ఏ వైద్యుడిని సంప్రదించాలి? మూడు సంవత్సరాల వయసు పిల్లలు చాలా హుషారుగా ఉంటారు. బాగా గెంతుతూ ఉంటారు. కుంటిగా నడవడం, నడకలో తేడా వచ్చిందంటే లోపల ఏదో సమస్య ఉండే ఉంటుంది. మీరు ఇప్పటికే వైద్యులకు చూపించామని చెబుతున్నారు. కానీ, ఏ డాక్టర్ అన్నది వివరించలేదు. పిల్లల వైద్యులతో తప్పని సరిగా చికిత్స చేయించాలి. ఎటువంటి గాయం లేకుండా, దెబ్బ కనిపించకుండా ఉన్నా.. పెద్దలు చూడనప్పుడు కిందపడి గాయపడవచ్చు. అవి కనిపించకపోవచ్చు. అందువల్ల నొప్పి, నడకలో మార్పు వస్తుంది. అలాంటి నొప్పి రెండు, మూడు రోజుల్లో సాధారణంగా తగ్గిపోవాలి. కొన్నిసార్లు జాయింట్స్ (కీళ్ల)లో, ఎముకలో, కండరాల్లో ఇన్‌ఫెక్షన్ ఉన్నా నొప్పి కలగడం, నడకలో మార్పు రావడానికి ఆస్కారం ఉంటుంది. ఆ ఇన్‌ఫెక్షన్ ఉంటే జ్వరం వస్తుంది. బిడ్డ హుషారుగా ఉండకపోవడం, రోజూ ఆడినట్టుగా ఆడకపోవడం జరుగుతుంది. కొన్నిసార్లు వారం, రెండు వారాలపాటు ఇన్‌ఫెక్షన్ ఉంటే కీళ్లలో నీరు చేరుతుంది. తుంటి ఎముక కీళ్లలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. ఈ ఇబ్బంది దానికదే తగ్గిపోతుంది. కొద్దిగా నొప్పి, కుంటుతూ నడవడం కనిపిస్తాయి. ఏది ఏమైనా, పిల్లల డాక్టర్, కుదిరితే పిల్లల ఎముకల డాక్టర్‌కి చూపిస్తే మంచిది. అవసరమైన ఎక్స్‌రే, స్కాన్, రక్తపరీక్షలు చేయించాలి. ఆ తర్వాత వైద్యుల సలహాలు పాటించాలి.

సూర్య ఉదయం
తెలుగు దిన పత్రిక
శనివారం 28 - 02 - 2026

# అనిల్ అంబానీకి ఈడీ షాక్

**రూ. 3.7 వేల కోట్లు విలువైన నివాసం జప్తు!**

**అనిల్ అంబానీ నివాసం అబోడ్‌ను అటాచ్ చేసిన ఈడీ**

**ఈ ఇంటి విలువ రూ.3,716.83 కోట్లు**



రిలయన్స్ ఏడీఏ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ(66)కి చెందిన ముంబయి నివాసం 'అబోడ్'ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం అటాచ్ చేసింది. ఈ నివాసం విలువ దాదాపు రూ.3,716.83 కోట్లు ఉంటుంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) ప్రకారం అనిల్ అంబానీ ఇంటిని అటాచ్ చేశామని ఈడీ అధికార వర్గాలు తెలిపాయి. ఈమేరకు ఈడీ నుంచి ఒక తాత్కాలిక ఆదేశం జారీ అయిందని చెప్పాయి. రిలయన్స్ ఏడీఏ గ్రూప్‌నకు చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) బ్యాంకు మోసానికి పాల్పడిందనే అభియోగాలను ఎదుర్కొంటోంది. ఈ కేసులోనే ముంబయిలోని పాలీ హిల్ ఏరియాలో ఉన్న అనిల్ అంబానీ నివాసం 'అబోడ్'ను ఈడీ అటాచ్ చేసింది. దీంతో బ్యాంకును ఆర్‌కామ్ మోసగించిన కేసులో ఇప్పటివరకు ఈడీ జప్తు చేసిన అనిల్ అంబానీ ఆస్తుల విలువ దాదాపు రూ.15,700 కోట్లకు చేరింది. విలాసవంతమైన అబోడ్ భవన సముదాయం ఎత్తు 66 మీటర్లు. ఇందులో 17 ఫ్లోర్లు ఉన్నాయి. ఈనేపథ్యంలో త్వరలోనే ముంబయిలోని ఈడీ ఆఫీసులో అనిల్ అంబానీని మరోసారి ప్రశ్నిస్తారని తెలుస్తోంది. ఇంతకుముందు తొలిసారిగా 2025 ఆగస్టులో ఆయన్ను ఈడీ అధికారులు ప్రశ్నించారు. అప్పట్లో అనిల్ అంబానీ స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు నమోదు చేశారు.

**యస్ బ్యాంకు నుంచి రూ.3వేల కోట్ల లోన్లు**

దర్యాప్తు వర్గాల కథనం ప్రకారం, 2017 నుంచి 2019 మధ్యకాలంలో యస్ బ్యాంకు నుంచి అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు దాదాపు రూ.3వేల కోట్ల దాకా లోన్లు తీసుకున్నాయి. అయితే ఆ రుణాలను నిర్దేశిత వ్యాపార అవసరాల కోసం వినియోగించలేదు. ఆ డబ్బులను షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు దారిమళ్లించారనే అభియోగాలు ఉన్నాయి. యస్ బ్యాంకు నుంచి ఆర్‌కామ్ తీసుకున్న రుణాన్ని ఇలాగే దారిమళ్లించారని అంటున్నారు. దీనిపై తొలుత సీబీఐ విచారణ జరిపి, రెండు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. ఆర్‌కామ్ సహా పలు అనిల్ అంబానీ కంపెనీలపై మోసం, లంచాలు ఇవ్వడం,



ప్రజాధనాన్ని దారి మళ్లించడం అనే అభియోగాలతో కేసులు నమోదు చేసింది.లోన్ల కోసం క్విడ్ ప్రోకో– నీకది, నాకిదిపెద్దపెద్ద కంపెనీలకు రుణాలను మంజూరు చేసే క్రమంలో బ్యాంకులు జారీ చేసే అధికారిక పత్రాన్ని 'క్రెడిట్ అప్రూవల్ మెమొరాండమ్' అంటారు. కాలం చెల్లిన, గడువు తీరిన క్రెడిట్ అప్రూవల్ మెమొరాండమ్‌లతో రుణాలను అనిల్ అంబానీ కంపెనీలు పొందాయనే అభియోగం ఉంది. పూర్తిస్థాయి అధికారిక అనుమతులు మంజూరు కాకముందే, ఈ లోన్ అమౌంట్లను అనిల్ అంబానీ కంపెనీల ఖాతాల్లో జమ చేశారనే ఆరోపణ కూడా ఉంది. ఇందుకోసం పలువురు యస్ బ్యాంకు ఉన్నతాధికారులతో క్విడ్ ప్రోకో (నీకది, నాకిది) డీల్స్‌ను కుదుర్చుకొని ఉండొచ్చనే కోణంలో ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. రిలయన్స్ ఏడీఏ గ్రూప్‌కు రుణాలను మంజూరు చేయడానికి యస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు రాణా కపూర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే దిశగానూ విచారణను నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో నేషనల్ హౌజింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా సహా ఎన్నో సంస్థల నుంచి కీలక సమాచారాన్ని సీబీఐ, ఈడీ సేకరించాయి.ఆ డబ్బు రిలయన్స్ హోం ఫైనాన్స్‌లోకే వెళ్లిందా ?అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్)పైనా దర్యాప్తు సంస్థలు ఫోకస్ పెట్టాయి. 2017 - 2018 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ రూ.3,742.60 కోట్ల కార్పొరేట్ రుణాలను మంజూరు చేయగా, 2018-2019లో ఏకంగా రూ. 8,670.80 కోట్ల రుణాలను మంజూరు చేసింది. ఈవివరాలను దర్యాప్తు సంస్థలకు స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అందించింది. బహుశా 2017 నుంచి 2019 మధ్యకాలంలో యస్ బ్యాంకు నుంచి తీసుకున్న లోన్ డబ్బులను రిలయన్స్ హోం ఫైనాన్స్ లిమిటెడ్‌లోకి మళ్లించి, ఇంతపెద్ద స్థాయిలో రుణాలను మంజూరు చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. ఏయే కంపెనీలకు ఈ లోన్లు ఇచ్చారు ? ఎంతవేగంగా ఈ రుణ దరఖాస్తులను ఆమోదించారు ? అనే వివరాలను ఇప్పటికే సేకరించారు.

# పనిచేయని వాట్సాప్ వెబ్


**ఎక్స్‌లో వెల్లువెత్తిన ఫిర్యాదులు**

**దేశవ్యాప్తంగా పలువురు యూజర్లకు వాట్సాప్ వెబ్ సేవల్లో అంతరాయం**

**లాగిన్, చాట్ సింకింగ్ సమస్యలపై ఫిర్యాదులు**

**ఎక్స్‌లో తమ ఇబ్బందులను పంచుకున్న నెటిజన్లు**

**సాంకేతిక లోపంపై స్పందించని వాట్సాప్ మాతృసంస్థ మెటా**




ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌కు చెందిన వెబ్ సేవల్లో శుక్రవారం ఉదయం అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా పలువురు యూజర్లు వాట్సాప్ వెబ్‌లోకి లాగిన్ అవ్వడంలో చాట్‌లను సింక్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డెస్క్‌టాప్‌లు, ల్యాప్‌టాప్‌లలో వాట్సాప్ వాడే యూజర్లు ఈ సమస్య కారణంగా కొంతసేపు ఇబ్బంది పడ్డారు.ఔటేజ్‌లను ట్రాక్ చేసే వెబ్‌సైట్ డౌన్‌డెటెక్టర్ ప్రకారం నిన్న ఉదయం 9 గంటల సమయంలో ఈ సమస్య ఎక్కువగా కనిపించింది. ఉదయం 8:54 గంటలకే సుమారు 16 మంది యూజర్లు ఫిర్యాదు చేసినట్టు ఈ వెబ్‌సైట్ గుర్తించింది. ఆ తర్వాత అరగంటకు పైగా కూడా సమస్య కొనసాగింది, ఫిర్యాదుల సంఖ్య 28కి చేరింది. దీంతో సమస్య కొంతసేపు కొనసాగినట్లు స్పష్టమైంది.ఈ సాంకేతిక లోపంతో చాలామంది యూజర్లు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్టులు పెట్టారు. 'వాట్సాప్ అందరికీ డౌన్ అయిందా? నా ఐఫోన్, లింక్డ్ డివైజ్‌లలో లాగిన్ చేయడానికి ప్రయత్నించి గంట దాటింది' అంటూ ఒక యూజర్ తన ఇబ్బందిని పంచుకున్నారు. ఇలాంటి పోస్టులతో ప్లాట్‌ఫామ్ నిండిపోయింది.అయితే, ఈ అంతరాయంపై వాట్సాప్ మాతృసంస్థ మెటా నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కూడా దీనిపై ఎటువంటి అప్‌డేట్ ఇవ్వలేదు. సమస్యకు గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. మొబైల్ యాప్‌లో మాత్రం సేవలు యథావిధిగా కొనసాగాయి.

# 'ఏఐ'పై టీసీఎస్ సీఈవో కృతివాసన్ ఆసక్తికర వ్యాఖ్య

**ఏఐ వల్ల సంభవించే మార్పులకు అనుగుణంగా కంపెనీ విధానాలు మార్చుకుంటోందని వెల్లడి**

**ఏఐ సాంకేతికతకు టీసీఎస్ భయపడదని వ్యాఖ్య**

**ఏఐ సాంకేతికత వినియోగంతో స్వీయ ఆదాయం తగ్గినా ఫర్వాలేదన్న టీసీఎస్**




కృత్రిమ మేధ (ఏఐ)పై టీసీఎస్ సీఈవో కృతివాసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏఐ సాంకేతికతకు టీసీఎస్ భయపడదని వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల సంభవించే మార్పులకు అనుగుణంగా కంపెనీ తన విధానాలను మార్చుకుంటోందని వెల్లడించారు. సంస్థ వార్షిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత వినియోగంతో స్వీయ ఆదాయం తగ్గినా ఫర్వాలేదని, వీటిని ఉపయోగించాలని సిబ్బందిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు.ఏఐ ఆధారిత సాంకేతిక వినియోగంలో యువ నిపుణులతో పోలిస్తే సీనియర్ స్థాయి ఉద్యోగులు నెమ్మదిగా ఉన్నారని తెలిపారు. తమ కంపెనీకి చెందిన ఆరు లక్షల మంది ఉద్యోగులకు ఏఐ నైపుణ్యం ఉండాలని భావిస్తున్నామని అన్నారు. ఉద్యోగులు కూడా అందుకు అనుగుణంగా కష్టపడాలని సూచించారు. ఉపాధి అవకాశాలను నూతన సాంకేతికత దెబ్బతీస్తుందనే అంశంపై టీసీఎస్ భయపడదని తెలిపారు.

# ఏప్రిల్ 1 నుంచి ఈ20 పెట్రోల్ విక్రయం తప్పనిసరి

**కేంద్రం కీలక ఆదేశం**

**దేశంలో మినిమం 95 కలిపిన ఈ20**

**పెట్రోల్ విక్రయం తప్పనిసరి**




ఏప్రిల్ 1 నుంచే అమలు– కీలక ఆదేశాలు జారీ చేసిన కేంద్రం దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 2026 ఏప్రిల్ 1 నుంచి 20శాతం వరకు ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20), కనీసం రిసెర్చ్ ఆక్టేన్ నంబర్ (ఆర్ఓఎన్) 95 కలిగిన ఇంధనాన్ని మాత్రమే విక్రయించాలని కేంద్రం ఆదేశించింది. 2026 ఫిబ్రవరి 17న చమురు మంత్రిత్వశాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, 20 శాతం వరకు ఇథనాలు మిశ్రమం, కనీసం రాన్ 95 కలిగిన పెట్రోల్‌ను మాత్రమే చమురు సంస్థలు దేశవ్యాప్తంగా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో, కొన్ని నిర్దిష్ట ప్రాంతాలకు పరిమిత కాలంపాటు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం కేంద్రానికి ఉంటుందని స్పష్టం చేసింది.

**ఇథనాల్ ఎందుకు కలపాలి?**

ఇథనాల్‌ను చెరకు, మొక్కజొన్న, ఇతర ధాన్యాల నుంచి తయారు చేస్తారు. అందుకే దీనిని పునరుత్పాదక ఇంధన వనరు అని చెప్పవచ్చు. పైగా దీనిని దేశీయంగా తయారు చేయవచ్చు. సాధారణ పెట్రోల్ కంటే ఇది తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తుంది. దేశంలో చమురు దిగుమతులు తగ్గించడంతోపాటు, కాలుష్య ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్‌ను తప్పనిసరి చేసింది. ఈ నిర్ణయం చెరకు, మొక్కజొన్న, సహా అగ్రికల్చర్ సర్‌ప్లస్‌కు డిమాండ్‌ను పెంచి, రైతులకు ఆర్థికంగా బాగా మేలు చేస్తుంది.

**వాహనాలపై ప్రభావం?**

2023-25 నుంచి భారతదేశంలో తయారైన మెజారిటీ వాహనాలు ఈ20 ఇంధనంతో నడిచేలా రూపొందించారు. కనుక వాటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. అయితే పాత వాహనాల విషయంలో మైలేజీ (3 -7 శాతం) స్వల్పంగా తగ్గే ఛాన్స్ ఉంటుంది. రబ్బరు, ప్లాస్టిక్ భాగాలు త్వరగా అరిగిపోయే అవకాశం ఉంది.ఈ20 కలిపిన పెట్రోల్ వాడినప్పుడు, ఇంజిన్ దెబ్బతినకుండా కనీసం రాన్ 95 కలపాలనే నిబంధన విధించింది కేంద్ర ప్రభుత్వం. ఆర్ఓఎన్ అంటే 'రిసెర్చ్ ఆక్టేన్ నంబర్'. ఇది ఇంధనం 'ఇంజిన్ నాకింగ్'ను ఎంత వరకు తట్టుకోగలదో తెలియజేస్తుంది. 'నాకింగ్' అంటే– ఇంజిన్ లోపల ఇంధనం అసమానంగా మండటం వల్ల వచ్చే శబ్దం, శక్తి కోల్పోవడం, కాలక్రమేణా ఇంజిన్ పాడవ్వడాన్ని నాకింగ్ అని అన్నారు. ఆక్టేన్ సంఖ్య ఎంత ఎక్కువగా ఉంటే, ఇంధనం అంత స్థిరంగా ఉంటుంది. సింపుల్‌గా చెప్పాలంటే, అధిక ఒత్తిడిలో కూడా ఇంధనం అదుపు తప్పకుండా స్థిరంగా ఉండడమే 'హై ఆక్టేన్'. ఇథనాల్ సహజంగానే అధిక్ ఆక్టేన్ విలువను (సుమారు రాన్ 108) కలిగి ఉంటుంది. కనుక పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం వల్ల ఇంజిన్ నాకింగ్‌ను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది.

**లక్ష్యం ఇదే!**

భారత్ 2022 జూన్ నాటికి 10 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని లక్ష్యం పెట్టుకుంది. దానిని ఐదు నెలల కంటే ముందే చేరుకుంది. దీనితో ప్రభుత్వం 20 శాతం బ్లెండింగ్ లక్ష్యాన్ని 2030 నుంచి 2026కు మార్చింది. ప్రస్తుతం దేశంలోని మెజారిటీ పెట్రోల్ బంకుల్లో ఈ20 పెట్రోల్ అందుబాటులో ఉంది. చమురు మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2014-15 నుంచి ఇప్పటి వరకు పెట్రోల్‌కు బదులుగా ఇథనాల్ వాడడం వల్ భారతదేశం రూ.1.40 లక్షల కోట్లకు పైగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది.

**మొక్కజొన్నకు ఫుల్ డిమాండ్!**

కేంద్రం ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలపాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఇథనాల్ పరిశ్రమ యాజమాన్యాలు మొక్కజొన్నలను అత్యధికంగా కొనుగోలు చేస్తున్నాయి. నూకలు, చెరకు పిప్పి తదితర ప్రత్యామ్నాయాలు ఉన్నా, మక్కలపైనే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. 2023-2024లో చెరకు, వరిని అధిగమించి, మొక్కజొన్న మొత్తం ఇథనాల్ ఉత్పత్తిలో 42.74 శాతం వాటాను పొందింది.

# 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' అధ్యక్షుడు, సీఈఓ రాజీనామా

**ఎప్‌స్టీన్ ఫైల్స్ ఎఫెక్ట్**

**ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో బోర్జ్‌పై వెల్లువెత్తిన ఆరోపణలు**

**డబ్ల్యూఈఎఫ్ సీఈఓ పదవికి రాజీనామా చేసిన బోర్జ్ బ్రెండే**




ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' (డబ్ల్యూఈఎఫ్)ను ఒక్క కుదుపు కుదిపింది. వివాదాస్పద అమెరికన్ బిలియనీర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, ఆ సంస్థ అధ్యక్షుడు, సీఈవో బోర్జ్ బ్రెండే తాజాగా తన పదవికి రాజీనామా చేశారు.అమెరికా న్యాయ శాఖ ఇటీవల బహిర్గతం చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బోర్జ్ బ్రెండే పేరు ప్రధానంగా వినిపించింది. ఈ నివేదికల ప్రకారం, బ్రెండే గతంలో ఎప్‌స్టీన్‌తో మూడుసార్లు నేరుగా భేటీ అయ్యారు. అంతేకాకుండా, వీరిద్దరి మధ్య ఈ-మెయిళ్లు, టెక్స్ట్ సందేశాల రూపంలో సంభాషణలు జరిగినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన డబ్ల్యూఈఎఫ్ పాలకమండలి, బ్రెండేపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలోనే బోర్జ్ బ్రెండే తన పదవి నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. "చాలా లోతుగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. ఈ సంస్థలో పనిచేసిన ఎనిమిదిన్నరేళ్ల కాలం నాకు ఎంతో విలువైనది" అని ఆయన పేర్కొన్నారు. అయితే తన రాజీనామా లేఖలో ఎక్కడా ఎప్‌స్టీన్ అంశాన్ని ఆయన నేరుగా ప్రస్తావించకపోవడం గమనార్హం.

**తాత్కాలిక బాధ్యతలు!**

బ్రెండే నిష్క్రమణతో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తాత్కాలిక అధ్యక్ష, సీఈవోగా అలోయిస్ జ్వింగీ బాధ్యతలు చేపట్టనున్నారు. బ్రెండేపై నిర్వహించిన స్వతంత్ర దర్యాప్తు పూర్తయిందని డబ్ల్యూఈఎఫ్ ప్రతినిధులు ధ్రువీకరించినప్పటికీ, ప్రస్తుతానికి వాటి వివరాలను పూర్తి గోప్యంగా ఉంచారు. ప్రపంచ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ అధ్యక్షుడు, సీఈఓ ఇలాంటి ఆరోపణలతో తప్పుకోవడం అంతర్జాతీయ వాణిజ్య, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# దలాల్ స్ట్రీట్ ధమాల్- సెన్సెక్స్ 1100 పాయింట్లు డౌన్

**పతనమైన ఐటీ, రియాలిటీ షేర్స్**

**ఏఐ ఎఫెక్ట్- 25,500 దిగువకు పడిపోయిన నిఫ్టీ**

**నష్టపోయిన మెటల్, ఫార్మా సెక్టార్లు**




దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది. కృత్రిమ మేధతో సరికొత్త టూల్స్ మార్కెట్లోకి రావడం వల్ల ఐటీ షేర్లు భారీగా పతనం అయ్యాయి. దీనితో మదుపరుల సంపద సుమారు రూ.6 లక్షల కోట్లు ఆవిరైంది.చివరికి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1068 పాయింట్లు నష్టపోయి 82,225 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 288 పాయింట్లు కోల్పోయి 25,424 వద్ద ముగిసింది.

**లాభపడిన షేర్లు :** ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలివర్, టైటాన్, పవర్‌గ్రిడ్, సన్‌ఫార్మా, రిలయన్స్, ఎస్‌బీఐ

నష్టపోయిన షేర్లు : టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, ఎటర్నల్ ఇన్ఫోసిస్, టీసీఎస్, ఎల్ అండ్ టీ, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ ఇవాళ అంథ్రోపిక్ ఏఐ దెబ్బకు నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 5 శాతానికి పైగా పతనమైంది. దానితోపాటు బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.68 శాతం క్షీణించగా, మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.54 శాతం మేర పడిపోయాయి. టెక్ స్టాక్స్ టెక్ మహీంద్రా ఏకంగా 6.6 శాతం మేర పతనమైంది.

**మార్కెట్ పతనానికి గల ప్రధాన కారణాలు**

ఆంథ్రోపిక్ తన 'క్లాడ్ కోడ్' టూల్‌తో పాత సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్‌ను ఆధునీకరించే పనిని చాలా సులభతరం చేస్తామని ప్రకటించింది. దీని ప్రభావం నేరుగా ప్రపంచ ఐటీ రంగంతోపాటు భారత్ ఐటీ కంపెనీలపై కూడా పడింది. అందుకే ఐటీ షేర్లు భారీగా నష్టపోయాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లను యూఎస్ సుప్రీంకోర్టు కొట్టివేసింది. అయినప్పటికీ ట్రంప్ మళ్లీ అదనపు సుంకాలు విధించే అవకాశం ఉందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో గ్లోబల్ మార్కెట్లు నష్టపోయాయి. ఆ ప్రభావం ఇండియన్ మార్కెట్లపైనా పడింది.ఇరాన్ అణుఒప్పందానికి రావాలని ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. గురువారం జెనీవాలో దీని చర్చలు జరగనున్నాయి. ఒకవేళ ఈ డీల్ కనుక కుదరకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకనే అవకాశం ఉంది. ఇది కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపించింది.అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 0.22 శాతం పెరిగి 71.66 డాలర్ల మార్కును దాటింది. భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఇది ప్రతికూలంగా మారింది. ఇక అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ రూ.90.96కు పడిపోవడం విదేశీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ కారణాల వల్ల నేడు దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి.'అధునాతన ఏఐ ప్రొడక్ట్స్ వచ్చినప్పుడు, సంప్రదాయ ఏఐ సర్వీస్‌లు ఇచ్చే కంపెనీలకు ఇబ్బంది ఏర్పడుతుంది. పైగా వాటిపై మార్జిన్ ఒత్తిళ్లు ఉంటాయి. అందుకే ప్రస్తుతం దేశీయ ఐటీ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ఇక ఐటీ రంగంలో దీర్ఘకాలిక ఒత్తిడి ఉంటే అది రియల్ ఎస్టేట్ డిమాండ్, వాల్యూయేషన్‌పై ప్రభావం చూపుతుందనే అంచనాలు ఉన్నాయి. అందుకే ఇవాళ రియల్టీ స్టాక్స్ నష్టపోయాయి' అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, రీసెర్చ్ హెచ్ వినోద్ నాయర్ అన్నారు.

**ఆసియా మార్కెట్లు**

ఏషియన్ మార్కెట్లో దక్షిణ కొరియాకు చెందిన కోస్పీ, షాంఘైకు చెందిన ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, జపాన్‌కు చెందిన నిక్కీ 225 లాభాలతో గట్టెక్కాయి. హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ మాత్రం నష్టాలను మూటగట్టుకుంది. కాగా యూరోపియన్ స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జర్మనీకి చెందిన డీఏఎక్స్, లండన్‌కు చెందిన ఎఫ్‌టీఎస్ఈ, పారిస్‌కు చెందిన సీఏసీ 40 ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇక సోమవారం యూఎస్ ఈక్విటీ మార్కెట్లు 2 శాతం మేర నష్టపోయిన విషయం తెలిసిందే.

సూర్య ఉదయం
తెలుగు దిన పత్రిక
శనివారం 28 - 02 - 2026





# విరోష్.. పెళ్లి జోష్..
# అంగరంగ వైభవంగా విజయ్-రష్మిక వివాహం

## 'నా భర్తను పరిచయం చేస్తున్నా' అంటూ రష్మిక భావోద్వేగం

## బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానంటూ విజయ్ ఆనందోత్సాహం

విజయ్ దేవరకొండ, రష్మిక మందన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా గురువారం అంగరంగ వైభవంగా జరిగిన కల్యాణంతో వెండితెర సూపర్‌హిట్ జోడీ.. మూడుముళ్ల బంధంలోకి ప్రవేశించింది. కొడవ, తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా వివాహం జరిగింది. 'గీతగోవిందం' చిత్రంతో వారిద్దరి ప్రణయ ప్రయాణం మొదలవగా, 'డియర్ కామ్రేడ్' సినిమాతో వారి ప్రేమ హాట్‌టాపిక్‌గా మారింది. ఏడేండ్ల దోబూచులాటకు తెరదించుతూ విజయ్, రష్మిక తమ బంధాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్నారు. పెండ్లి ఫొటోలను పంచుకుంటూ 'ప్రాణస్నేహితురాలినే నా భార్యగా చేసుకున్నా' అని విజయ్ ట్వీట్ చేయగా.. 'నా భర్త మిస్టర్ విజయ్ దేవరకొండ' అని రష్మిక పోస్టు చేశారు.

'గీత గోవిందం' వారిద్దరి ప్రణయానికి శ్రీకారం చుట్టింది. అష్టపదుల సాక్షిగా చిగురించిన వలపు బంధం దినదిన ప్రవర్ధమానమై సప్తపదుల వైపు నడిపించింది. వెండితెర సూపర్‌హిట్ జోడీ నిజ జీవితంలో మూడుముళ్ల బంధంతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. అగ్ర తారలు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న (విరోష్) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గురువారం ఉదయం 10:10 గంటలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడుముళ్లు వేశారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుకకు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ రిసార్ట్స్ వేదికగా నిలిచింది.

రెండు కుటుంబాల సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా పెళ్లి ఘట్టాలను నిర్వహించారు. తొలుత తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిపించారు. సాయంత్రం నాలుగు గంటలకు కర్ణాటక కొడవ సంప్రదాయంలో పెళ్లి తంతుని నిర్వహించారు. వివాహానంతరం కొత్త జంటకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. వివాహానంతరం విజయ్-రష్మిక మందన్న సోషల్‌మీడియాలో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు. 'మీకు నా భర్తను పరిచయం చేస్తున్నా.. మిస్టర్ విజయ్ దేవరకొండ' అంటూ రష్మిక మందన్న ఎమోషనల్ పోస్ట్‌ని షేర్ చేసింది. 'విజయ్..నాకు జీవితంలో నిజమైన ప్రేమను పరిచయం చేసిన వ్యక్తి. ప్రశాంతత ఎలా ఉంటుందో నాకు చూపించిన వ్యక్తి. నిర్మొహమాటంగా నేను వ్యక్తం చేసే భావాలకు ఎప్పుడూ అడ్డు చెప్పని వ్యక్తి. పెద్ద కలలు కనాలని, నేను ఏదైనా సాధించగలనని నమ్మకం కలిగించిన వ్యక్తి. స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు ఎంత గొప్పగా ఉంటాయో తెలియజేసిన వ్యక్తి. నేను ఈయన గురించి ఒక పుస్తకం రాయగలను. ఓ మహిళగా నా కలల్ని సాకారం చేసి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టావు. నేను నిజంగా అదృష్టవంతురాలిని విజ్జూ. ఇకపై ప్రతీది అందంగా, అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే నువ్వు నాతో ఉన్నావు' అంటూ రష్మిక మందన్న తన పోస్ట్‌లో పేర్కొన్నది.

**బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా చేసుకున్నా : విజయ్**

వివాహానంతరం సోషల్‌మీడియా ఖాతాలో పెళ్లి ఫొటోలను షేర్ చేసిన విజయ్ దేవరకొండ తన ప్రేమకథను అభిమానులతో పంచుకున్నారు. తన బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానని చెప్పారు. 'ఓ రోజు ఆమె మిస్ అయినప్పుడు తెలిసింది.. తను పక్కనే ఉంటే బాగుండేదని. ఆమె ఎదురుగా ఉంటే తినే భోజనానికి కూడా ఓ అర్థం ఉంటుందని తెలుసుకున్నా. జిమ్‌లో తను పక్కనుంటే వర్కవుట్స్ తాలూకు కష్టం కూడా సులభంగా అనిపించేది. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనశ్శాంతిని ఇచ్చే ఇల్లు తనే అని నాకు అర్థమైంది' అంటూ విజయ్ దేవరకొండ ఆనందం వ్యక్తం చేశారు.







# కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్న వైష్ణవి

'బేబీ' చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది వైష్ణవి చైతన్య. ఫస్ట్ మూవీతోనే క్లాసిక్ హిట్ అందుకున్న ఈ బ్యూటీ..ప్రస్తుతం వరుస మూవీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ ఆమె నటిస్తున్న చిత్రాల్లో 'ఎపిక్' ఒకటి. ఈ సినిమాతో ఆమె మరోసారి ఆనంద్ దేవరకొండతో జతకట్టబోతుండగా.. మూవీపై ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ బ్యూటీ కోలీవుడ్ ఎంట్రీకి సిద్ధం అయింది. హాట్‌స్పాట్ డైరక్టర్ విఘ్నేష్ కార్తీక్‌తో జివి ప్రకాష్ ఓ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఫీమేల్ లీడ్ కోసం వైష్ణవి చైతన్యను ఫైనల్ చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్నీ పనులు కంప్లీట్ కాగా.. త్వరలో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వనున్నారు మేకర్స్. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్ అవుతుండగా.. వైష్ణవి ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




# జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే!!

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న లేటెస్ట్ రివేంజ్ రొమాంటిక్ లవ్ స్టోరీ 'డెకాయిట్'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ 'రూబారూ' ప్రోమో రిలీజ్ చేశారు. 'జూలీయట్.. నువ్వు ఉంటావు కదా' అని స్టార్ట్ అయిన ఈ ప్రమోలో అడివి శేష్, మృణాల్ ఇన్నోసెంట్ లుక్స్ ఆకట్టుకుంటుండగా.. ఫైనల్‌గా అడివి శేష్ జైల్లో ఉన్నట్లు చూపిస్తూ ప్రోమో కట్ చేశారు. ఈ ప్రోమోను సోషల్ మీడియా వేదికగా హీరో అడివి శేష్ షేర్ చేస్తూ.. 'జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే' అనే ట్యాగ్‌ను జోడించి ఆసక్తిని పెంచాడు. కాగా.. షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో.. ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్, సునీల్, అతుల్ కులకర్ణి కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య 'డెకాయిట్' చిత్రం ఉగాది కానుకగా మార్చి 19న థియేటర్లలోకి రానుంది.



# జాంబీల హంగామా మళ్లీ మొదలు

'జాంబీ రెడ్డి' అనే సరికొత్త ప్రయోగంతో హీరోగా ఎంట్రీ ఇచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకున్న తేజా సజ్జా.. ప్రజెంట్ బాక్సాఫీస్ వద్ద వరుస బ్లాక్ బస్టర్స్‌తో సంచలనం సృష్టిస్తున్నాడు.పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉన్న ఈ యువ హీరో.. ఇప్పుడు తన కెరీర్‌లో ఫస్ట్ హిట్ ఇచ్చిన జోనర్‌లో మళ్లీ అడుగుపెడుతున్నాడు. తెలుగులో మొదటి జాంబీ సినిమాగా తెరకెక్కి రికార్డు క్రియేట్ చేసిన 'జాంబీ రెడ్డి'కి సీక్వెల్‌గా ఇప్పుడు 'జాంబీ రెడ్డి 2' పట్టాలెక్కడానికి సిద్ధమైంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని తెలుస్తుండగా.. మొదటి భాగం (జాంబీ రెడ్డి)కి ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని ఓ సర్‌ప్రైజింగ్ డైరెక్టర్ హ్యాండిల్ చేయబోతున్నారని టాక్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సీక్వెల్‌లో జాంబీల హంగామా మామూలుగా ఉండబోదని తెలుస్తుండగా.. ఈ ఎగ్జైటింగ్ న్యూస్‌తో ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.



I PRINTED, PUBLISHED & OWNED By M.SUNIL KUMAR at SWAMY OFFCET PRINTERS #1/339/17SREE RAM NAGAR, BHARPET, KURNOOL DISTRIC, ADONI 518301.
EDITOR : M.sunil kumar, #1/339/17, sree ram nagar, bharpet,near nobel college ,ramjal road Adoni kurnool district- 518301 Andhra Pradesh. E-mail: Suryaudhayamdaily@gmail.com